

# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు



పిఠాపురంలో నా గెలుపు చరిత్రలో నిలిచిపోవాలి

- పవన్ కళ్యాణ్

9



బాపట్ల ప్రజాగళం ఎన్నికల సభకు పోటెత్తిన జనం. ఉద్వేగంగా మాట్లాడుతున్న చంద్రబాబు

# జగన్.. ఓ ఫేక్ ఫెలో!

- అబద్ధాలు, మోసాలు, కుట్రలు అతని బ్రాండ్
- జగన్ గేమ్ ఈజ్ ఓవర్ అంటున్నారు జనం
- అబద్ధాలకోరుని ఇంటికి పంపడానికి 'సిద్ధం'
- మేము పేదల పక్షం.. జగన్ పెత్తందారు పక్షం
- 13న కూటమి విజయం లాంఛనప్రాయమే
- సామాజిక సంక్షేమానికి నేను డ్రైవర్నవుతా
- సీమ నీటి ప్రాజెక్టులకు అధిక ప్రాధాన్యం
- కర్నూలుకు నీళ్లిస్తే.. నా జన్మ ధన్యమే
- బుడగజంగాలు, బోయల గుర్తింపునకు కృషి
- ముస్లింలకు అన్నివిధాలా అండగావుంటా..
- అణగారిన వర్గాల ఆదరణకు ముందుంటా
- ఎమ్మిగనూరు ప్రజాగళంలో చంద్రబాబు ఉద్ఘాటన

2

5ఏళ్ల నరకంపై ఇంటింటా చర్చ జరగాలి

3

బాపట్లను టూరిజం హబ్‌గా మారుస్తా

4

74

## కౌంట్‌డౌన్ కామెంట్రీ



ఓటుతోనే ప్రజల తలరాత మారుతుందని కొత్తగా సెలవిచ్చారు సీఎం జగన్. రాష్ట్రంలో మార్పును కొనసాగించేందుకు ఓటు వేయాలని కర్నూలు టూర్‌లో పిలుపునిచ్చారు. నిజానికి జనం ఓటు వేయడానికి ఆసక్తిగా కంటి కునుకు లేకుండా ఉన్నారు. విపక్షానికి మద్దతుగా.. వైసీపీకి వ్యతిరేకంగా.

ఓటుతోనే మారునంట
రాష్ట్ర ప్రజల తలరాత!
జలగన్నే సెలవిచ్చెను
కూటమిదే గెలుపంతా...!!

వైసీపీ అభ్యర్థులు
పేదలకే పేదలంట!
కోట్ల కోట్లు తినమరిగి
ఓట్ల జోలె పట్టెనంట!!

జగను కూడ కోరుతుండు
రాష్ట్రంలో పెనుమార్పు
గెలుపుదారి కానరాక
కలిగెనేమొ కనువిప్పు..!!

ఏంజెప్పిన నమ్మలేము
నాయకుడే అబద్ధం!
హూ కిల్డ్..హౌ కిల్డ్
తేల్చి చెప్పె 'వివేకం'!!

-మహాదేవ

అక్రమార్కుల

# తాటతీస్తాం

- మైనింగ్ దోపిడీపైనే తొలి విచారణ
- ఎన్నికల ప్రచారంలో యువనేత లోకేష్

ప్రజా ప్రభుత్వం ఏర్పాటవ్వగానే మొట్టమొదట విచారణ జరిపేది -జె గ్యాంగ్ దోపిడీపైనే. ఐదేళ్లపాటు యథేచ్ఛగా సాగించిన మైనింగ్ దోపిడీ దందాను కూకటివేళ్లతో పెకిలిస్తాం. జగన్ ఏలుబడిలో జ్యుడీషియరీ తప్ప అన్ని పాలనా వ్యవస్థలను ధ్వంసం చేశారు. మైనింగ్ శాఖలో లేనివి ఉన్నట్లుగా చూపి భారీఎత్తున అక్రమాలకు పాల్పడ్డారు. ఎన్జీటీ ఆదేశాలను సైతం బేఖాతరు చేసి సహజ వనరులను దోచేసిన ఘనులను వదిలేది లేదు. పూర్తిస్థాయి విచారణ జరిపిస్తాం. అక్రమార్కుల తాటతీస్తాం.

- వివరాలు 5 పేజీలో..



జగన్‌రెడ్డి మెడకు

## పింఛన్ల పంపిణీ

- వైసీపీ స్వార్థ రాజకీయాలతో ప్రభుత్వ విధులకు వాలంటీర్లు దూరం
- ఎన్నికల కోడ్ ముగిసే వరకు సచివాలయాల్లోనే పింఛన్ల పంపిణీ
- మండుటెండల్లో వృద్ధులకు తప్పని తిప్పలు

8

## జగన్‌రెడ్డి హామీలు - ముఖ్యమంత్రి మోసాలు

చిత్తూరు జిల్లాకు మొండి చేయి

10

# జగన్.. ఓ ఫేక్ ఫెలో!



- మాటలు ఫేక్.. చేతలు ఫేక్.. సంక్షేమం ఫేక్
- జగన్ గేమ్ ఈజ్ ఓవర్.. మే 13న మన గెలుపు లాంఛనమే
- మనం పేదల పక్షం.. జగన్ పెత్తందారు పక్షం
- వందలాది కోట్లున్న వైసీపీ వాళ్లు పేదలట!
- అన్నివర్గాల అభివృద్ధికి నేను డ్రైవర్నవుతా
- సీమ నీటి ప్రాజెక్టుల దిశ, దశ మారుస్తా
- కర్నూలుకు నీళ్లిస్తే.. నా జన్మ ధన్యమే
- బుడగజంగాలు, కురబ, బోయల సామాజిక గుర్తింపునకు కృషి
- ముస్లింలకు అన్నివిధాలా అండగావుంటా..
- ఎమ్మిగనూరు ప్రజాగళంలో చంద్రబాబు ఉద్ఘాటన

ఎమ్మిగనూరు (చైతన్యరథం): ప్రజాగళం సభలకు పోటెత్తుతున్న జనవాహిని చూస్తుంటే జగన్ ఇంటికెళ్లే రోజు దగ్గర పడిందనిపిస్తుందని తెలుగుదేశం జాతీయాధ్యక్షుడు చంద్రబాబు వ్యాఖ్యానించారు. '1994 తరువాత మళ్లీ ప్రజల్లో ఇంత కసి చూస్తున్నాను. అసమర్థ పాలకుడి ఏలుబడిలో ఐదేళ్లుగా అనుభవించిన నరకానికి రెట్టింపు గిఫ్ట్ ఇవ్వాలన్న కసి ప్రజల్లో కనిపిస్తుంది. ఈసారి ఎన్నికల్లో ఫ్యాను రెక్కలు ముక్కల్కై డస్ట్‌బిన్‌లోకి పోవడం ఖాయం' అన్నారు. మే 13న కూటమి విజయం లాంఛనమేనని ధీమా వ్యక్తం చేశారు. ప్రజాగళం ఎన్నికల యాత్రలో భాగంగా ఆదివారం కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు సభలో చంద్రబాబు మాట్లాడారు. అబద్ధాలతో రాష్ట్ర ప్రజలను మోసం చేసిన ముఖ్యమంత్రి జగన్ 'ఓ ఫేక్ ఫెలో' అంటూ చంద్రబాబు నిప్పులు చెరిగారు. నైతిక రాజకీయాలకు పాతరేసిన జగన్ - బీజేపీతో తెలుగుదేశం ఎన్నికల పొత్తు తాత్కాలిక మేనంటూ ఫేక్ ప్రచారాలు చేస్తున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. టెక్నాలజీని తప్పుడు కథనాల రూప కల్పనకు వినియోగిస్తూ-ఉన్నది లేనట్టు లేనిది ఉన్నట్టు చూపించే కుటిల యత్నాలకు జగన్ తెరతీస్తున్నాడన్నారు. ప్రజలు అమాయకులు కారని, జగన్ మోసాలు ఇక చెల్లవని తీవ్ర స్వరంతో హెచ్చరించారు. 'హూ కిల్డ్ బాబాయ్' అని గద్దెమీదున్న ఫేక్ ఫెలోని ప్రశ్నిస్తున్నాను. గొడ్డలి వేటు వేసిందెవరో ఇక ప్రపంచం ముందు దాచలేవు. చంపిన వాళ్లను పక్కన పెట్టుకుని ఎంపీ సీటిచ్చి.. బాధితలపై కేసులుపెట్టి రోడ్డుకు లాగావు? స్వయానా చెల్లినే ఇబ్బందులకు గురి చేసిన నువ్వు ముఖ్యమంత్రివా? నీకు మానవత్వం ఉందా? అని చంద్రబాబు ప్రశ్నించారు. తెదేపా ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు రద్దుచేసి.. తానేదో కొత్తగా ఉద్ధరిస్తున్నట్టు ప్రచారం చేసుకుంటున్న వైసీపీ బండారంపై విరుచుకుపడ్డారు. తెదేపా ఎప్పుడూ పేదల పక్షమేనని, వైసీపీ పెత్తందారుల పక్షమేనన్నారు. బీసీలు తెదేపా డీఎన్ఏలోనే ఉన్నారని, ఆయా వర్గాల అభ్యున్నతికి తెలుగుదేశం కట్టుబడి ఉందని ప్రకటించారు. బీసీ వర్గాల్లోని కురబలు, బుడగజంగాలను ఎస్సీలు, బోయలను ఎస్టీలుగా గుర్తించేందుకు కట్టుబడి ఉన్నామన్నారు. ముస్లింలకు అండగా నిలిచిన పార్టీ తెలుగుదేశం అంటూ.. అన్ని సామాజిక వర్గాల సంక్షేమానికి తాను డ్రైవర్‌ని అవుతానని చంద్రబాబు ప్రకటించుకున్నారు. ప్రజాగళం సభలకు పోటెత్తుతున్న జనాన్ని చూసి చెప్తున్న 'జగన్ గేమ్ ఈజ్ ఓవర్' అని చంద్రబాబు ప్రకటించారు. అడ్డొచ్చిన వైసీపీని సైకిల్ తొక్కుకుంటూపోతుంది. గ్లాసు కుమ్ముకుంటూ పోతుంది. వీళ్లిద్దరికీ కమలం బలం తోడైంది. ఇక కూటమి గెలుపు అన్‌స్టాపబుల్ అని చంద్రబాబు అన్నారు.

## నమ్మించి సీమ గొంతుకోశాడు జగన్

జగన్ నమ్మించి గొంతు కోస్తాడని చెప్పడానికి ప్రస్తుత రాయలసీమ నిలువెత్తు ఉదాహరణ. 52 అసెంబ్లీ స్థానాల్లో వైసీపీకి 49 అప్పగించారు. అంత బలాన్నిచ్చిన సీమ భవిష్యత్ గురించి ఆలోచించాడా? జగన్ ఏలుబడిలో ఒక్క ఇరిగేషన్ ప్రాజెక్టైనా వచ్చిందా? అని చంద్రబాబు నిలదీశారు. తానూ రాయలసీమ బిడ్డనేనని, తెదేపా ప్రభుత్వ హయాంలో సాగునీటి ప్రాజెక్టులకు 68వేల కోట్లు వెచ్చిస్తే.. ఒక్క రాయలసీమకే 12వేల కోట్లు ఖర్చుచేశాం. వైసీపీ సర్కారు కేవలం 2వేల కోట్లు మాత్రమే వెచ్చించిందంటూ, సీమ సంక్షేమం గురించి మాట్లాడే నైతిక హక్కు జగన్‌కు లేదన్నారు. మాట్లాడితే తన పాలనకు ఓ బ్రాండు తగిలించుకుంటున్న జగన్, సీమ కు నీళ్లివ్వడంలో బ్రాండ్ ఎక్కడుందో చూపించాలని నిలదీశారు. సీమకు చుక్క నీరివ్వలేదు. అభివృద్ధికి తట్ట మట్టి ఎత్తలేదు. రాయలసీమలో 102 ప్రాజెక్టు లను రద్దు చేశావ్. గురురాఘవేంద్ర ప్రాజెక్టును పూర్తిగా ఎండగట్టావ్. ఈ దుర్మార్గాలేనా సీమపై జగన్ ముద్ర? అని తీవ్రస్వరంతో ప్రశ్నించారు. సీమకు ప్రాణాధార మైన తుంగభద్రపై హెచ్ఎల్‌సీ, గండ్రేవుల, గురురాఘ వేంద్ర, వేదవది, వెలుగోడు ప్రాజెక్టులను తెదేపా ముందుకు తీసుకెళ్తే.. వాటినీ నిర్వీర్యం చేశాడు. సీమ రైతు సంక్షేమం కోసం డ్రిప్ ఇరిగేషన్‌కు ప్రాధాన్యత నిచ్చి 90శాతం సబ్సిడీలిస్తే వాటినీ రద్దు చేశాడు. పనుల్లేక ఈ ప్రాంత కూలీలు వలసలు పోవడానికి జగన్ అసమర్థ విధానాలు కారణం కాదా? రాయల సీమ ద్రోహి జగన్‌కు ఓటేస్తే భస్మాసుర హస్తాన్ని మన నెత్తిన మనమే పెట్టుకున్నట్టని చంద్రబాబు హెచ్చరిం చారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే సీమ నీటి ప్రాజెక్టులను పరిగెత్తిస్తాం. డ్రిప్ ఇరిగేషన్‌కు పెద్దపీట వేసి అద్భుతాలు సాధిద్దాం. ఆర్డీఎస్ కుడి కాలువ పూర్తి చేస్తాం. గోదావరి కృష్ణా అనుసంధానాన్ని లక్ష్యం చేసుకుందాం. కృష్ణా జలాలు కర్నూలుకు ఇవ్వ గలిగితే నా జన్మ ధన్యమైనట్టేనంటూ.. సీమ సాగునీటి ప్రాజెక్టుల దశ, దిశ మారుస్తానని చంద్రబాబు హామీ ఇచ్చారు.

## ఇది కదా సామాజిక న్యాయం

టీడీపీ అధికారంలోకి వస్తే భవిష్యత్ బాగుంటుందని యువత, విద్యార్థులు ఆశపడుతున్నారు. వాళ్ల ఆశలు వమ్ముకానివ్వను అని చంద్రబాబు హామీ ఇచ్చారు. తెదేపా ఎప్పుడూ పేదలపక్షమేనని, కర్నూలు జిల్లాలో ఎక్కువగావున్న పేదలు, వెనుకబడిన వర్గాలైన బోయ, కురబ, చేనేత, మాదిగ, మైనారిటీల సంక్షేమానికి పార్టీ కట్టుబడి ఉంటుందని చంద్రబాబు హామీ ఇచ్చారు. టీడీపీ డిఎన్ఏలోనే బీసీ ఉందని గుర్తు చేస్తూ.. బడుగు వర్గాలతో పార్టీకున్న అనుబంధాన్ని ఎవ్వరూ విడదీయలేరని చంద్రబాబు ధైర్యం చెప్పారు. సామాన్యుడు, ఎంపీటీసీగా గెలిచిన వ్యక్తి, కురబల కోసం రాజీలేని పోరాటం చేసిన పంచలింగాల నాగరాజును ఎంపీ అభ్యర్థిగా ప్రకటించామని, మంత్రాలయంలో రాఘవేంద్రరెడ్డి అనే బోయ కులస్థుడిని ఎమ్మెల్యే అభ్యర్థిగా, ఆలూరులో లింగాయత్ వర్గానికి చెందిన వీరభద్ర గౌడ్‌ను, పత్తికొండలో ఈడిగ వర్గానికి చెందిన కేఈ కృష్ణమూర్తి కుమారిడిని ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించటాన్ని చూస్తే.. తెలుగుదేశం పేద బడుగు వర్గాలకు ఇచ్చే ప్రాధాన్యతను తేటతెల్లం చేస్తుందన్నారు. మిత్రపక్షమైన బీజేపీ సైతం ఆదోని నుంచి బోయవర్గానికి చెందిన పార్థసారథికి ఇస్తే, కర్నూలో వైశ్య, కొడుమూరులో మాదిగ వర్గానికి చెందిన ఎస్సీలకు అభ్యర్థిత్వం ఇచ్చినట్టు చంద్రబాబు చెప్పారు. ఇక ఎమ్మిగనూరుకు సంబంధించి జయనాగేశ్వరరెడ్డి కుటుంబ డీఎన్ఏ తెలుగుదేశంలో ఉందన్నారు. పేద, బడుగువర్గాలకు రాజకీయ ప్రాధాన్యత కల్పిస్తోన్న తెదేపాను, దాని మిత్రపక్షాల అభ్యర్థులను పెద్ద మెజారిటీతో గెలిపించి సామాజిక న్యాయాన్ని బలోపేతం చేయాల్సిన బాధ్యత ఆయా వర్గాలపైనే ఉందని చంద్రబాబు పిలుపునిచ్చారు. తన అభ్యర్థులంతా కడు పేదవాళ్లని పెత్తందారు జగన్ చెప్పడం హాస్యాస్పదంగా ఉందని చంద్రబాబు ఎద్దేవా చేశారు. వైసీపీ అభ్యర్థులను ప్రస్తావిస్తూ.. బుట్టా రేణుక నిరుపేద కుటుంబమా? అని బాబు నిలదీశారు. 2014లోనే ఆమె ఆస్తి రూ.250 కోట్లన్నారు. వైసీపీ నుంచి బరిలోవున్న రామయ్య చాలా పేదవాడు జగన్ దృష్టిలో అని ఎద్దేవా చేశారు. మంత్రాలయంలో బాలనాగిరెడ్డి ఇసుక, మట్టితోపాటు మంత్రాలయం దేవుడినీ మింగేసిన వ్యక్తి కాదా? వీళ్లకి సీట్లిచ్చి పేదవాళ్లకు సీట్లిచ్చానని చెప్పుకోవడం జగన్ అనైతిక రాజకీయానికి అద్దం పడుతోందని చంద్రబాబు ఎద్దేవా చేశారు. 'ఆదోనిలో వలసపక్షి ఉన్నారు. మంత్రాలయం, ఆదోని, గుంతకల్లులోను షాడోలే. సాయిప్రతాప్‌రెడ్డి ఎక్కడ నుంచి వచ్చారు. 1983లో వాళ్ల నాన్న టీడీపీలోనే ఉండేవాడని గుర్తు చేస్తూ.. యుద్ధాల్లో సామంత రాజును చంపేసి రాజ్యాన్ని పంచుకున్నట్లుగా వీళ్లు ఇక్కడ నాయకులను అణగదొక్కి దోపిడీకి పాల్పడుతున్నారని చంద్రబాబు విమర్శించారు.

## మేమెప్పుడూ పేదలపక్షమే

సామాజిక న్యాయమంటే రాష్ట్రంలో ఒకే సామాజిక వర్గానికి పెద్దపీట వేసి.. మిగిలిన వర్గాల ప్రాధాన్యతను అణగదొక్కడమా? అని చంద్రబాబు ప్రశ్నించారు. పేదల సంక్షేమానికి కట్టుబడివున్న పార్టీ తెలుగుదేశమైతే.. పెత్తందారులు, భూస్వాముల బాగుకు పనిచేసే పార్టీ వైసీపీ అని చంద్రబాబు ఎత్తిపొడిచారు. బీసీ డిక్లరేషన్ తెచ్చిన ఘనత తెదేపాకే దక్కుతుందన్నారు. 50 ఏళ్లు పైబడిన బీసీలకు రూ.4వేల ఫించన్ హామీ ఇచ్చామన్నారు. ఫించన్లు మొదటి తారీఖునే ఇంటిదగ్గరే ఆంక్షలు లేకుండా అందించే దృక్పథంతో ఉన్నామన్నారు. 5 ఏళ్లల్లో వెనకబడిన వర్గాలకు రూ.1.5 లక్షల కోట్లతో సబ్‌ప్లాన్ తెస్తామని హామీ ఇచ్చారు. స్థానిక సంస్థ ఎన్నికల్లో బీసీలకు రిజర్వేషన్ 34శాతం టీడీపీ కల్పిస్తే.. జగన్‌రెడ్డి 24శాతానికి తగ్గించడంతో దాదాపు 17 వేల మంది పదవులు కోల్పోయారన్నారు. బీసీ రిజర్వేషన్లను 34 శాతానికి పెంచుతామని హామీ ఇచ్చారు. కులగణన చేసి ధామాషా ప్రకారం నిధులు ఖర్చు పెడతామని, బీసీ వర్గాల్లోని కురబలు, బుడగ జంగాలను ఎస్సీలు, బోయలను ఎస్టీలుగా గుర్తించేందుకు కట్టుబడి ఉన్నామన్నారు. రూ.5వేల కోట్లతో ఆదరణలో ఆధునిక పనిముట్లు ఇస్తామని, విదేశీ విద్య, స్టడీసర్కిల్, విద్యోన్నతి పథకాలు పునరుద్ధరిస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారు. చంద్రన్న బీమాతో రూ.10 లక్షల ఆర్థిక సాయం అందిస్తామని, శాశ్వత కులధృవీకరణ పత్రాలిస్తామని, బీసీ భవనాలు, కమ్యునిటీ హాళ్ల నిర్మాణం పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. చేనేతలకు హ్యాండ్‌లూమ్ ఉంటే రూ.200యూనిట్లు, పవర్‌లూమ్ అయితే రూ.500యూనిట్లు కరెంట్ ఉచితంగా ఇస్తామన్నారు. చేనేతలకు ఫైనాన్స్ కార్పొరేషన్ పెట్టి కుటుంబాలకు ఆర్థిక సాయం అంది స్తామని, ఎమ్మిగనూరు కేంద్రంగా టెక్స్ టైల్స్ పార్కు తెస్తానని హామీ ఇచ్చారు.

## మైనారిటీలకు మేమే అండ

టీడీపీ వెనకబడిన వర్గాలకు అత్యధికంగా సీట్లిచ్చిందని చంద్రబాబు స్పష్టం చేశారు. సామాజిక న్యాయం అంటూ గొప్పలు చెప్పుకుని.. ప్రత్యర్థులపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్న వైసీపీ ధైర్యం వుంటే చర్చకు రావాలని చంద్రబాబు సవాల్ చేశారు. పేర్లతో సహాచర్చించేందుకు మేం సిద్ధం? మీరుసిద్ధమా? అని నిలదీశారు. ఒకేవర్గానికి 49సీట్లు ఇచ్చిన వైసీపీ నాయకులా సామాజిక న్యాయంపై మాట్లాడేది అని ఆగ్రహం వ్యక్తం చేశారు. 1995లో మాదిగలకు ఏ,బి,సి,డి, తీసుకువచ్చింది టీడీపీ అని గుర్తుచేశారు. మాదిగలకు జిల్లాల వారీగా క్యాటిగరైజేషన్ తీసుకొస్తామని, మాల,మాదిగ,రెల్లి వర్గాలకు అన్ని విధాలా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. రెండుసార్లు ఎన్డీలో వున్నా ఏ ఒక్క ముస్లింకీ హక్కుల భంగం వాటిల్లకుండా చూశామని గుర్తుచేశారు. హైదరబాద్, కర్నూలులో ఉర్దూ యూనివర్శిటీలు, ఉర్దూను రెండో భాషగా పెట్టడం, రంజాన్ తోఫాలు అందించడం,ముస్లింలకు అధికశాతం నిధులుకేటాయించడం... ఇవన్నీ తెలుగుదేశం ఘనతలేనన్నారు. దుల్హన్ పథకం ద్వారా ఆడబిడ్డలకు పెళ్లిళ్లు చేయించామని, దుకాన్, మకాన్ ద్వారా షాపులు ఇచ్చామని, మౌజన్, ఇమాంలకు గౌరవ వేతనం కల్పించామన్నారు. ఐదేళ్లు కేంద్రంలోని బీజేపీకి రహస్య సహకారం అందించిన వైసీపీ, ఇప్పుడు రాజకీయ పునరేకీకరణపై పిచ్చి ప్రచారాలు చేయడం ఆ పార్టీ నైజాన్ని బయట పెడుతుందన్నారు. ఎన్డీఏ అధికారంలోకి వస్తే ముస్లిం రిజర్వేషన్లకు ముప్పు ఉందంటూ రెచ్చగొట్టే ప్రకటనలు చేయడం.. వైసీపీ విశ్వసనీయతకు అద్దం పడుతుందన్నారు. టీడీపీ ఎప్పుడూ అధికారంలో ఉన్నా 4శాతం ముస్లిం రిజర్వేషన్లు కాపాడిరదని గుర్తు చేశారు. మా పిల్లల భవిష్యత్ నువ్వే చంద్రన్న అంటూ ముస్లింలు కోరుతున్నారని చంద్రబాబు అన్నారు. ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలకూడదనే పవన్ కళ్యాణ్, బీజేపీలతో కలిసి వస్తున్నామన్నారు. కేంద్రంలో ఎన్డీయే అధికారంలోకి రానున్న తరుణంలో -ముఖ్యమంత్రిగా తానుంటే హైదరాబాద్‌ను మించిన అభివృద్ధిని ఏపీలో సాధించవచ్చని చంద్రబాబు అన్నారు. రాష్ట్రాభివృద్ధికి కేంద్ర సహకారం అవసరమని వివరిస్తూనే.. పొత్తులు రాష్ట్రం కోసమేగానీ పార్టీల కోసం కాదన్నారు.

## సామాజిక వర్గాల సంక్షేమానికి డ్రైవర్నవుతా

తెదేపా పాలనలో ఏటా బడ్జెట్‌లో 19.15శాతం సంక్షేమానికి ఖర్చు పెడితే.. జగన్ ఏలుబడిలో బడ్జెట్ కేటాయింపులు 15.08శాతం మాత్రమే. జగన్ అమలు చేశానని చెప్పుకుంటున్న పథకాలు తొమ్మిదైతే.. తెదేపా సంక్షేమ పథకాలు 100. పేదోడి ఆకలి తీర్చడానికి రూ.5కే తెదేపా అన్నం పెడితే.. జగన్ వచ్చి నోటిదగ్గర కూడు కొట్టేశాడు. దుల్హన్, ఆదరణ, రంజాన్ తోఫా, రైతులకు డ్రిప్ ఇరిగేషన్, పంటల బీమా, స్టడీ సర్కిల్స్, బెస్ట్ అవైలబుల్ స్కూళ్లు, చేనేతలకు పథకాలు ఇవీ తెదేపా బ్రాండ్. సంక్షేమాన్ని సర్వనాశనం చేయడం జగన్ బ్రాండ్. తెలుగుదేశం పార్టీ ఎస్సీలకు 27, బీసీలకు 30, మైనారిటీలకు 10పథకాలు అమలు చేస్తే.. వాటిని రద్దు చేసింది జగన్ సర్కారు. మద్యపాన నిషేధం అమలుచేసిగానీ ఓటడగనన్న వ్యక్తి.. అదే నాసిరకం మద్యం ఏరుల్కైపారించి వేల కోట్లు వెనకేసుకున్నాడు. ప్రజారోగ్యాన్ని సర్వనాశనం చేశాడు. అక్క చెల్లెమ్మల సంక్షేమం అంటూ దగాకోరు మాటలతో మహిళలను జగన్‌మోసం చేస్తున్నాడని చంద్రబాబు దుయ్యబట్టారు. ఆడ బిడ్డలకు పెత్తనమిచ్చి ఆత్మస్థయిర్యాన్ని పెంచి ప్రపంచానికే ఆదర్శం చేయాలన్న ఆలోచన తెలుగుదేశం పార్టీదే అన్నారు. ఈ సందర్భంగా డ్వాక్రా సంఘాలు, ఆస్తిలో సమాన హక్కు, కాలేజీలు స్కూళ్లలో 33శాతం రిజర్వేషన్, వంట గ్యాస్ అంశాలను ప్రస్తావించారు. జగన్ మాదిరిగా ఒట్టొట్టి బటన్ నొక్కకుండా -నిజమైన బటన్ నొక్కుతానని చంద్రబాబు హామీ ఇచ్చారు. 18ఏళ్లు పైబడిన ఆడబిడ్డలకు నెలకు రూ.1,500. ఇద్దరుంటే రూ.3వేలు, ముగ్గురుంటే రూ.4,500వేలు, నలుగుంటే రూ.6వేలు ఇస్తామన్నారు. తల్లికి వందనం పేరుతో ఒక బిడ్డ ఉంటే రూ.15వేలు, ఇద్దరుంటే రూ.30వేలు, ముగ్గురుంటే రూ.45వేలు, నలుగురుంటే రూ.60వేలు ఇస్తామన్నారు. తాను దీపం పెడితే జగన్‌రెడ్డి ఆర్పేశాడని ఎద్దేవాచేస్తూ.. ఏడాదికి 3 గ్యాస్ సిలెండర్లు ఉచితంగా ఇస్తామన్నారు. ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పిస్తామన్నారు. ఆడబిడ్డల చైతన్యానికే కాదు, ప్రజల భవిష్యత్‌కు, బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ, రైతు సంక్షేమానికీ తాను డ్రైవర్‌గా ఉంటానని చంద్రబాబు హామీ ఇచ్చారు. యువతకు 20 లక్షల ఉద్యోగాల కల్పన తన పూచీ అన్నారు. మెగా డిఎస్సీ వేయడమే కాదు, పద్ధతి ప్రకారం జాబ్ క్యాలెండర్ వేస్తానన్నారు. నిరుద్యోగులకు 3వేల భృతి ఇస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారు.





# 5ఏళ్ల నరకంపై ఇంటింటా చర్చ జరగాలి

- వైసీపీ స్మగ్లర్లను చిత్తుగా ఓడించాలి
- సైకిల్‌పై కమలం, గ్లాస్‌తో దూసుకెళ్దాం
- పింఛన్ ఇవ్వలేక.. మాపై నెపమేస్తారా?
- వెలిగొండ నుంచి నీళ్లిస్తా
- ప్రజాగళం విజయం కూటమిపై ప్రజల నమ్మకానికి సంకేతమన్న చంద్రబాబు

మార్కాపురం (చైతన్యరథం): ప్రజాగళం పేరిట పదిహేను సభలు పెట్టాను. రెట్టించిన ఉత్సాహంతో జనం పోటెత్తుతున్నారు. ప్రజల్లో-కూటమిపై నమ్మకం ఒకపక్క. దుర్మార్గ వైసీపీపై కసి మరోపక్క కనిపిస్తుంది. ఇది చాలు ఎన్డీయే గెలుపు ఖాయమని చెప్పడానికి. దుర్మార్గుడు రాజకీయాల్లో ఉండకుండా వదిలించుకోవాల్సిన సమయం ఆసన్నమైంది. ప్రజాగళం వేదిక నుంచి పిలుపిస్తున్నా. సైకిల్ మీద కమలం పెట్టుకొని, జనసేన గ్లాస్ పట్టుకొని-ఎదురొచ్చిన వైసీపీని తొక్కేద్దాం. తొక్కుకుంటూ ముందుకుపోదామని చంద్రబాబు పిలుపునిచ్చారు. ఐదేళ్ల జగన్ పాలనలో రాష్ట్ర ప్రజలు అనుభవించిన నరకంపై ఇంటింటా చర్చ జరగాలని చంద్రబాబు కోరారు. ప్రజాగళం ఎన్నికల ప్రచార సభల్లో భాగంగా ఆదివారం సాయంత్రం మార్కాపురం సభలో తెదేపా అధినేత చంద్రబాబు.. విధ్వంస పాలకుడు జగన్‌ను ఏకిపారేశారు. వైసీపీ దుర్మార్గ విధానాలను దునుమాడుతూనే.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత చేపట్టబోయే సంక్షేమాన్ని సుదీర్ఘంగా వివరించారు. కూటమిని గెలిపించాల్సిన అవసరాన్ని వివరిస్తూ తప్పుడు ప్రచారాలతో విద్వేషాలు సృష్టించేందుకు ప్రయత్నిస్తున్న వైసీపీ నాటకాలను నమ్మొద్దని విజ్ఞప్తి చేశారు. 'ఐదేళ్ల విధ్వంసం జగన్‌ది. ఐదేళ్ల కృషి మనది. ప్రజాపక్షాన నిలబడిన మన కష్టానికి మే 13వ ఫలితం అందుకోబోతున్నాం. రాష్ట్రాన్ని విధ్వంసానికి గురి చేసిన పాలకుడికీ చెక్ పెట్టబోతున్నాం. కూటమి విజయం లాంఛనప్రాయమే. రాష్ట్రంలో ప్రతిచోటా ఇదే చర్చ జరగాలి'అని చంద్రబాబు వివరించారు. ఒంగోలులో కొండేపి తప్పా అన్నింటిలోను జగన్‌ను గెలిపించినా ఒక్క అభివృద్ధికార్యక్రమం చేపట్టారా? అని నిలదీశారు.

## వెలిగొండకు నీళ్లిచ్చే పూచీ నాదీ

ఈ ప్రాంతంలో నీళ్లుంటే బంగారం పండిరచే రైతులున్నారు? నాడు సమైక్యాంధ్రలో నీళ్లు కావాలని మీరు అడిగితే వెలుగొండకు శంకుస్థాపన చేశాను. దాన్ని జగన్ సర్కారు నిర్వీర్యం చేసింది. కోర్టు లిటిగేషన్‌లో పెట్టింది. నేను అధికారంలోకి వచ్చిన తరువాత సమస్యలన్నింటినీ పరిష్కరించి పనులను పూర్తిచేస్తానని హామీ ఇచ్చారు. టీడీపీ అధికారంలో ఉండుంటే 2020 నాటికే నీళ్లు వచ్చి ఉండేవని, గోదావరి నీళ్లు నాగార్జున సాగర్‌కు తెచ్చి నదుల అనుసంధానంతో ప్రతి ఎకరాకు నీళ్లు అందించాలన్నది తన ప్రణాళిక అని చంద్రబాబు వివరించారు. వెలిగొండ ప్రాజెక్టు పూర్తైవుంటే 15 లక్షలమందికి తాగు నీరు, 4 లక్షల ఎకరాలకు సాగు నీరు అందేదని,ఆ ప్రాజెక్టును నిర్వీర్యం చేశారని చంద్రబాబు విచారం వ్యక్తంచేశారు. వెలుగొండ పూర్తికి అన్ని విధాలుగా ప్రయత్నం చేస్తే, కమీషన్ల కక్కుర్తితో కాంట్రాక్టర్‌ను మార్చి నాశనం చేశారు. 80శాతం టీడీపీ పూర్తి చేస్తే 20శాతం పథకాన్ని పూర్తి పూర్తి చేయలేని దద్దమ్మ మూడు రాజధానులు కడతాననడం హాస్యాస్పదంగా ఉందన్నారు. వెలిగొండను పూర్తిచేశాకే ఓట్లు అడుగుతానన్న జగన్,రైతులకు నష్టపరిహారం ఇవ్వకుండా ముఖం చాటేస్తున్నాడు.మొన్న వరదాల మాటు నుంచి వచ్చి రిబ్బన్ కట్‌చేసి పారిపోయాడని ఎద్దేవా చేశారు. పూర్తికాని ప్రాజెక్టుకు ఏ దద్దమ్మైనా ప్రారంభిస్తాడా? అని ప్రశ్నిస్తూ.. అది జగన్‌కే చెల్లిందని చంద్రబాబు ఎద్దేవా చేశారు. ప్రజాగళం వేదికనుంచి హామీఇస్తున్నా.. వెలిగొండను ప్రారంభించింది నేను. పూర్తిచేసేది నేను. నీళ్లివ్వ బోయేదీ నేనే అని చంద్రబాబు సభికుల హర్షధ్వానాల మధ్య ప్రకటించారు. పోలవరం ప్రాజెక్టును ప్రస్తావిస్తూ.. 72 శాతం పనులుతాను పూర్తిచేస్తే జగన్‌రెడ్డి ప్రాజెక్టును గాలికొదిలేయడమే కాదు, గుత్తేదారుడిని మార్చి ప్రాజెక్టునే నాశనం చేశాడని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## మార్కాపురం కేంద్రంగా జిల్లా

మార్కాపురాన్ని కొత్త జిల్లాగా తీసుకువస్తానని, రామాయపట్నం పోర్టు నిర్మాణానికి అన్ని పనులూ పూర్తిచేసి రంగం సిద్ధం చేస్తే.. జగన్ వచ్చాక టెండర్లు రద్దుచేసి డబ్బుల కోసం లాలూచీ పడి రివర్స్ టెండర్‌కు పాల్పడ్డాడని దుయ్యబట్టారు. ఇండోనేషియా నుంచి ఆసియా పల్ప్ ఫ్యాక్టరీని రూ.25వేల కోట్ల పెట్టుబడితో సాధిస్తే.. వాళ్లు పారిపోయేలా చేసింది జగన్‌రెడ్డేనని విమర్శించారు. సంక్షేమం పేరట జగన్ బటన్ నొక్కడమే తప్ప చేసిందేమీ లేదని ఎద్దేవా చేశారు. ఈ ప్రాంతానికి సమృద్ధిగా జలాలు అందించి, మార్కాపురం కేంద్రంగా జిల్లానుచేసి, యువతకు ఉద్యోగాలిప్పిస్తానని చంద్రబాబు హామీఇచ్చారు. 2014-19లో సంక్షేమానికి పెద్ద పీటవేసింది టీడీపీయేనని, సంక్షేమం అంటే గుర్తుకొచ్చేది ఎన్టీఆర్ అన్నారు. జగన్ అసమర్థ బటన్ నొక్కుడువల్ల పెట్రోల్, డీజిల్, సేల్స్ టాక్స్, ఆస్తిపన్ను, ఆర్టీసీ ఛార్జీలు పెరిగాయని, నిత్యావసరాల ధరలు ఆకాశానికి అంటాయని విమర్శించారు. సంక్షేమానికి బటన్ నొక్కుతున్నానని అబద్ధాలు చెప్తున్న జగన్, జాబ్ క్యాలెండర్ బటన్ ఎందుకు నొక్కలేదని ప్రశ్నించారు. జాబు రావాలంటే బాబు రావాలి. మీ పిల్లల భవిష్యత్ బాగుండాలంటే బాబు రావాలి. గంజాయి రావాలంటే మాత్రం జగనే రావాలి అని చంద్రబాబు చమత్కరించారు. జగన్ తాగు నీళ్ల బదులు జే బ్రాండ్ తెచ్చి తాగించాడని, నిత్యావసర ధరలు తగ్గించేందుకు, సీపీఎస్



రద్దు, మద్యపాన నిషేధం, గుంటలుపడే రోడ్లు బాగు, కాంట్రాక్టర్లకు డబ్బులు ఇచ్చేందుకు, రైతులకు డ్రిప్ ఇవ్వడానికి, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీల సబ్‌ప్లాన్ కోసం మాత్రం బటన్ నొక్కలేకపోయాడని ఎద్దేవా చేశారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వస్తే అప్పుల సంక్షేమానికి బదులు సంపద సృష్టితో సంక్షేమాన్ని అమలు చేస్తామన్నారు. కేంద్రం మెడలు వంచి ప్రత్యేకహోదా తెస్తానని చెప్పి తానే మెడలు దించేశాడని దుయ్యబడుతూ, ఐదేళ్లలో కేంద్రంనుంచి ఒక్క రూపాయి తీసుకురాలేకపోయాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. వ్యక్తిగత కేసులు తప్ప జగన్‌రెడ్డికి ఏమీ పట్టదని విమర్శించారు.

## వైసీపీ స్మగ్లర్లను చిత్తుగా ఓడిరచండి

బీజేపీతో పొత్తుముస్లిం వర్గాలకు అన్యాయం చేస్తుందని రెచ్చగొట్టే దిగజారుడు ప్రకటనలు చేస్తున్న వైసీపీపై చంద్రబాబు నిప్పులు చెరిగారు. తాను అధికారంలో ఉండగా ముస్లింలకు ఎలాంటి అన్యాయం జరగదన్నది చరిత్ర చెప్తోందని, ముస్లింల అభ్యున్నతికి తెలుగుదేశం కట్టుబడి ఉంటుందని హామీ ఇచ్చారు. ప్రజలు గెలవాలంటే కూటమి గెలవాలంటూనే, రాష్ట్రాన్ని గెలిపించడం కోసమే కూటమి అని చంద్రబాబు వివరించారు. సంక్షేమం సాధించాలి, అభివృద్ధి సాధించాలి, ప్రాజెక్టులు కట్టాలి, ప్రగతి రథాన్ని పరిగెత్తించాలి. ఇంతటి బృహత్తర బాధ్యత చేపట్టేందుకు సిద్ధంగా ఉన్నామని, అన్నివర్గాల అభివృద్ధికి తాను ద్వైవర్ణవుతానంటూ చంద్రబాబు ప్రకటించారు. అందరి ఆమోదంతోనే సీట్ల కేటాయింపులు జరిగాయని, ఈ ఎన్నికల్లో మాగుంట శ్రీనివాసులురెడ్డి, కందుల నారాయణరెడ్డిలకు బటన్ గుద్ది అఖండ మెజారిటీతో గెలిపించే బాధ్యత మీదేనని చంద్రబాబు విజ్ఞప్తి చేశారు. వైసీపీ అభ్యర్థులపై విమర్శలు గుప్పిస్తూ.. తిరుపతి నుంచి ఎర్రచందనం స్మగ్లర్‌ను ఇక్కడ పోటీకి తీసుకొచ్చారు.

ఒంగోలు వుప్పు గురించి తెలిసీ ఓటేస్తారా? చిత్తూరులోను మరో ఎర్ర చందనం స్మగ్లర్‌ను బరిలోకి దింపారు. దుర్మార్గులను చిత్తుగా ఓడిరచి వెనక్కి పంపాలని చంద్రబాబు పిలుపునిచ్చారు. వైసీపీ పింఛన్ల డ్రామాపై చంద్రబాబు స్పందిస్తూ.. స్వప్రయోజనాలకు వాడుకుని ఖజానాకు ఖాళీ చేశారు. పింఛన్లు చెల్లించలేని పరిస్థితి తీసుకొచ్చి.. తెదేపా అడ్డుకోవడం వల్లే పింఛన్లు ఇవ్వలేకపోతున్నామని పాపపు ప్రచారానికి దిగుతున్నారు. పింఛన్లు ఇవ్వమని మనమే చెప్తున్నాం. ఎన్నికల కమిషన్ పర్యవేక్షణలో ఇంటి దగ్గర ఉన్న వాళ్లకే పింఛన్ ఇవ్వాలని సూచిస్తున్నాం అని చంద్రబాబు వ్యాఖ్యానించారు







చైతన్యరథం

# బాపట్లను టూరిజం హబ్‌గా మారుస్తా





- ఆక్వా, హార్టికల్చర్‌ను అభివృద్ధి చేస్తాం
- బాపట్ల వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి దోపిడీదారుడు.. ఎన్డీఏ ఎమ్మెల్యే అభ్యర్థి సేవాభావం కలవాడు
- బాపట్ల వైసీపీ ఎంపీ అభ్యర్థి ఒక రౌడి.. ఎన్డీఏ ఎంపీ అభ్యర్థి నిజాయితీగల రిటైర్డ్ ఐపీఎస్
- ఎవరు కావాలో మీరే తేల్చుకోండి...!
- బాపట్ల ప్రజాగళం సభలో టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు పిలుపు

బాపట్ల, చైతన్యరథం: బాపట్లను టూరిజం హబ్‌గా మారుస్తామని, అక్వా, హార్టీకల్చర్‌ను అభివృద్ధి చేస్తానని టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు హామీ ఇచ్చారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం బాపట్లలో నిర్వహించిన ప్రజాగళం సభలో ఆయన మాట్లాడుతూ బాపట్ల పట్టణంలో యువతకు ఉద్యోగాలు కల్పిస్తామన్నారు. డ్రైనేజీ, కలుషిత త్రాగునీరు, దోమలు వంటి సమస్యలను పరిష్కరిస్తానని చెప్పారు. బాపట్లల కొత్త రిజర్వాయిర్ నిర్మాణం చేపడతామన్నారు. బాపట్లకు హెచ్‌డిపిఏ టెక్నాలజీ ద్వారా మంచినీరు అందిస్తామని చెప్పారు. ఒరుగంటి రెడ్లకు ఒక కార్పొరేషన్ ఏర్పాటుచేసి వారికి ఆర్థికంగా పైకి తీసుకు వస్తానని హామీ ఇచ్చారు.

### బాపట్ల ఎన్డీయే ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు నిజాయితీపరులు

బాపట్లలో పోటీ చేస్తున్న ఎన్డీయే ఎమ్మెల్యే అభ్యర్థి వర్మ సామాజిక సేవకు మారు పేరుగా ఉన్నారని చెప్పారు. 508రోజుల నుండి అన్నా క్యాంటీన్లతో పేదల ఆకలి తీరుస్తున్నారని, ఫౌండేషన్ ద్వారా 5 రూపాయలకే మినరల్ వాటర్‌ను 31గ్రామాలకు అందిస్తున్నాడని, పేదల వైద్య ఖర్చు లకోసం ఆర్థిక సాయం చేస్తున్నాడని చెప్పారు. పాస్టర్లకు క్రిస్మస్ కానుకలు, ఇమామ్, మౌజంలకు రంజాన్ తోఫా, మసీదు, చర్చి, గుడి నిర్మాణాలకు ఆర్థికసాయం చేస్తున్నాడని తెలిపారు. రాజకీయాలు కాదు సేవా భావమే వర్మ అభిమతమని, బాపట్ల ప్రజలకు సేవలందించాలనే వర్మ రాజకీయాల్లోకి వచ్చారని చంద్రబాబు అన్నారు. బాపట్ల పార్లమెంటరీ ఎన్డీయే అభ్యర్థి కృష్ణ ప్రసాద్ తనకు వ్యక్తిగతంగా తెలుసునని, తాను ముఖ్యమంత్రిగా ఉండగా తొమ్మిది సంవత్సరాలు ఐపీఎస్‌గా పని చేశాడని తెలిపారు. మంచి వ్యక్తి అని, నీతి నిజాయితీగా బ్రతికి పది మందికి ఉపయోగపడ్డారని చెప్పారు. అందుకే వెతికి వెతికి ఒక సామాజిక వర్గానికి న్యాయం చేయాలని కృష్ణ ప్రసాద్‌ను నిలబెట్టామన్నారు. బాపట్ల ఎంపీగా కృష్ణ ప్రసాద్‌ను, ఎమ్మెల్యే నరేంద్ర వర్మను గెలిపించాల్సిన బాధ్యత బాపట్ల ప్రజలపై ఉందన్నారు.

### బాపట్ల ఎమ్మెల్యే ఓ దోపిడీదారు

బాపట్లలో ఎమ్మెల్యే కోన రఘుపతి ఇసుక మాఫియాతో కలిసి ఇసుకను దోచేస్తున్నాడని, 50 అడుగుల లోతుకి ఇసుకను తోడ్చేశాడని, దీని వల్ల భూగర్భ జలాలు అడుగంటి పోయాయని చంద్రబాబు ఆందోళన వ్యక్తం చేశారు. జగనన్న కాలనీలంటూ తక్కువ ధరలకు భూములను కొని ఎక్కువ ధరలకు అమ్ముకొని అందులో కూడా డబ్బులు కొట్టేసిన ఘనుడని, బాపట్లలో ఎవరైనా వెంచర్ వేయాలంటే ఎకరాకు రూ.10 లక్షల చొప్పున కప్పం కట్టాలని, వేరే వాళ్ళని పెట్రోల్ బంకు పెట్టనివ్వకుండా..ఒక్కటే పెట్రోల్ బంకు పెట్టుకొని అరాచకాలు చేస్తున్నాడని ధ్వజమెత్తారు. కాగా బాపట్ల వైసీపీ ఎంపీ అభ్యర్థి నందిగం సురేష్ ఓ రౌడీ అని చెప్పారు. సేవాభావం, నిజాయితీ ఉన్న వ్యక్తులు కావాలో, దోపడీదారులు, రౌడీలు కావాలో బాపట్ల ప్రజలే తేల్చుకోవలన్నారు.

### కార్యకర్త కుంచాల వెంకట రత్నం కుటుంబానికి అండగా ఉంటా

బాపట్ల మీటింగ్‌కు వచ్చి రద్దీ ఎక్కువ ఉందని ఇంటికి తిరిగి వెళ్తున్న మన కార్యకర్త ఆర్టీసీ బస్సు ఢీ కొట్టడంతో మరణించాడని చంద్రబాబు తెలిపారు. కుంచాల వెంకటరత్నానికి తనప్రగాఢ సానుభూతిని తెలిపారు. మన కుటుంబసభ్యుడి మరణవార్తను తనను తీవ్రంగా కలిచివేసిందన్నారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున ఏమీ ఇవ్వ కూడదని, కానీ వారి కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకుంటామని హామీ ఇచ్చారు.

రానున్న ఎన్నికలు తమ కోసం కాదని, ఈ రాష్ట్రం కోసమని అన్నారు. ఎన్డీఏకు మీరు ఓటు వేస్తే సహజ వనరుల దోపిడీ ఉండదని, ధరల బాదుడు ఉండదని, కక్ష రాజకీయాలు ఉండవని, ప్రజాస్వామ్యంపై దాడులు ఉండవని, వ్యవస్థలు నిర్వీర్యం కావని ప్రజలకు నమ్మకం, భరోసా కల్పించి నెం.1 స్టేట్‌గా ఆంధ్రప్రదేశ్ ను తయారు చేస్తామన్నారు. నిర్దిష్టమైన ప్రణాళికతో ముందుకు వస్తామన్నారు. సంక్షేమం, అభివృద్ధి రెండూసమాంతరంగా తీసుకువెళ్ళి అభివృద్ధి చేస్తామని చంద్రబాబు హామీనిచ్చారు.











చైతన్యరథం

# అధికారంలోకి వచ్చాక మైనింగ్ దోపిడీపైనే తొలి విచారణ!

- 5ఏళ్లలో అన్ని పాలనా వ్యవస్థలను జగన్ ధ్వంసం చేశారు
- వాలంటీర్ వ్యవస్థ సేవలను సమర్థవంతంగా వినియోగిస్తాం
- మంగళగిరి ఎన్నికల ప్రచారంలో యువనేత నారా లోకేష్



మంగళగిరి,చైతన్యరథం: రాష్ట్రంలో ప్రజాప్రభుత్వం ఏర్పాటయ్యాక గత అయిదేళ్లుగా జె-గ్యాంగ్ యథేచ్ఛగా సాగించిన మైనింగ్ దోపిడీపైనే మొట్టమొదటగా విచారణ జరుపుతామని యువనేత నారా లోకేష్ పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళగిరి నియోజకవర్గం తాడేపల్లి రూరల్ కుంచనపల్లి అన్నపూర్ణ రెసిడెన్సీ వాసులతో యువనేత ఆదివారం ఉదయం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ... రాష్ట్రంలో అయిదేళ్ల జగన్ పాలనలో జ్యుడీషియరీ తప్ప అన్ని పాలనా వ్యవస్థలను ధ్వంసం చేశారు, ముఖ్యంగా మైనింగ్‌శాఖలో లేనివి ఉన్నట్లుగా చూపి భారీఎత్తున అక్రమాలకు పాల్పడ్డారు. ఎన్ జీటీ ఆదేశాలను సైతం బేఖాతరు చేసి సహజవనరులను విచ్చలవిడిగా దోచుకున్నారు. వీటన్నింటిపై పూర్తిస్థాయి విచారణ జరిపించి అక్రమార్కులపై కఠిన చర్యలు తీసుకుంటాం. సరళతరమైన ఇసుక విధానాన్ని తీసుకొచ్చి నిర్మాణరంగానికి గత వైభవం తెస్తాం. విశాఖలో రుషికొండ, ఉండవల్లిలో సహజసిద్ధమైన కొండలను పిండి చేసి సొమ్ముచేసుకున్నారు. మూడు రాజధానుల పేరుతో నాటకమాడిన జగన్ అయిదేళ్లుగా ఏఒక్క ప్రాంతంలో ఒక్క ఇటుక వేసిన పాపాన పోలేదు. ఆయన మాత్రం 500కోట్లతో విశాఖలో ప్యాలెస్ కట్టుకున్నాడు. జగన్ సర్కారు అరాచకాన్ని ప్రశ్నిస్తున్నందుకు మాపై తప్పుడు కేసులు బనాయించారు. ఇటీవల విజయసాయిరెడ్డి మాట్లాడుతూ... 2024 ఎన్నికల తర్వాత చంద్రబాబుపై మరో 11కేసులు పెడతామని అంటున్నారు. బాంబులకే భయపడని కుటుంబం మాది, మీ తప్పుడు కేసులకు భయపడతామా? చంద్రబాబు గారికి రాష్ట్ర అభివృద్ధిపై తప్ప డబ్బు సంపాదనపై ధ్యాస లేదు. అలా ఉండి ఉంటే హైటెక్ సిటీ నిర్మాణానికి ముందు వెయ్యి ఎకరాలు, అమరావతి రాజధానిగా ప్రకటించే ముందు 500 ఎకరాలు కొనేసి ఉండేవారు. అభివృద్ధి, సంక్షేమాలను జోడెద్ల బండిలా నడిపించాలన్నది టీడీపీ సిద్ధాంతం. ఒక్క కియా పరిశ్రమతో అనంతపురం జిల్లా ప్రజల తలసరి ఆదాయం 30వేలు పెరిగింది. కియా వల్ల 50వేలమందికి ఉద్యోగావకాశాలు లభించాయి. రాబోయే రోజుల్లో అలాంటివి వంద తెచ్చి రాష్ట్రాన్ని ప్రగతిపథంలో పరుగులు తీయిస్తాం. చంద్రబాబు ముందుచూపుతో రెండున్నర దశాబ్దాల క్రితం సైబర్ టవర్స్ నిర్మాణంతో ఐటిని అభివృద్ధి చేయడం వల్ల ఈరోజు హైదరాబాద్‌లో 10లక్షల మంది బిడ్డలకు ఉద్యోగావకాశాలు లభించాయి. అదేవిధంగా విశాఖలో ఐటిని అభివృద్ధి చేయాలని లక్షకోట్ల విలువైన అదానీ డాటా సెంటర్ ను రప్పించి, గత ప్రభుత్వంలో భూమిని కూడా కేటాయించాం. ఈరోజు ఆ సంస్థ ఎటువెళ్లిందో తెలియదు. మా మొట్టమొదటి ఎజెండా యువతకు ఉద్యోగాల కల్పన. ఇప్పుడున్న పరిస్థితుల్లో కష్టతరమైనా ఆ లక్ష్యాన్ని సాధిస్తాం.



## వాలంటీర్ వ్యవస్థను మెరుగ్గా తీర్చిదిద్దుతాం

రాబోయే రోజుల్లో వాలంటీర్ వ్యవస్థను పటిష్టం చేసి, మెరుగైన సంక్షేమాన్ని ప్రజలకు అందజేస్తాం. ఈ వ్యవస్థను స్థానిక సంస్థలతో అనుసంధానిస్తే ఇంకా మంచి ఫలితాలు వచ్చే అవకాశం ఉంది. జగన్ ప్రభుత్వం వాలంటీర్లను తమస్వార్థ రాజకీయాలకోసం వాడుకుంటోంది.ఐరాజకీయాలకు అతీతంగా వాలంటీర్ వ్యవస్థ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య సంక్షేమ వారధిగా ఉండేలా తీర్చిదిద్దుతాం.

పోలవరాన్ని 72శాతం పూర్తి చేసింది గత టిడిపి ప్రభుత్వమే, అధికారంలోకి వచ్చాక ఆ ప్రాజెక్టును మేమే పూర్తిచేస్తాం. జోన్లవారీగా అధునాతన పంటలను ప్రోత్సహిస్తాం. పెట్టుబడులను తగ్గిం చి వ్యవసాయాన్ని లాభసాటిగా మారుస్తామని లోకేష్ చెప్పారు. జగన్ గొప్పనటుడు, ఆయన సినిమాల్లోకి వెళ్లుంటే భాస్కర్ అవార్డు వచ్చి ఉండేది, బాబాయిని లేపేసి నాటకాలాడుతున్నారని దుయ్యబట్టారు.







## ఈస్టర్ సందర్భంగా సెయింట్ పాల్స్ చర్చిలో లోకేష్ ప్రార్థనలు

మంగళగిరి: ఈస్టర్ పర్వదినాన్ని పురస్కరించుకొని మంగళగిరి సెయింట్ పాల్స్ లూథరన్ చర్చిని యువనేత నారా లోకేష్ ఆదివారం సందర్శించారు. క్రైస్తవ సోదరులతో కలిసి ప్రార్థనల్లో పాల్గొన్నారు. యువనేతను క్రైస్తవ మతపెద్దలు సాదరంగా ఆహ్వానించి ఆశీస్సులు అందించారు. ఈస్టర్ సందర్భంగా క్రైస్తవ సోదరులకు లోకేష్ శుభాకాంక్షలు తెలిపారు. మానవాళి సుఖశాంతులతో జీవించడానికి క్రీస్తుబోధనలు దోహదపడతాయని, శత్రువులపైన కూడా ఏసుక్రీస్తు చూపిన దయ, క్షమాగుణాలు నేటి సమాజానికి మార్గదర్శకంగా నిలుస్తాయని అన్నారు.



# యావత్ దేశం మంగళగిరివైపు చూసేలా అభివృద్ధి చేస్తా!

- అధికారంలోకి వచ్చాక టిడ్కో కాలనీల్లో పూర్తి మౌలిక సదుపాయాలు
- 100రోజుల్లో గంజాయికి చెక్ పెడతాం
- మంగళగిరి, తాడేపల్లి రచ్చబండ సభల్లో యువనేత నారా లోకేష్



మంగళగిరి: దేశం మొత్తమ్మీద 4వేల అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్నాయి, రాబోయే ఎన్నికల్లో తనను గెలిపిస్తే యావత్ దేశం మంగళగిరి వైపు చూసేలా అభివృద్ధిచేస్తానని యువనేత నారా లోకేష్ పేర్కొన్నారు. మంగళగిరి టిడ్కో కాలనీ, తాడేపల్లి మహానాడు కాలనీ రచ్చబండ సభల్లో యువనేత పాల్గొన్నారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ... ప్రభుత్వాలు మా రొచ్చు కానీ ఇచ్చిన మాట శాశ్వతం, గత ఎన్నికల సమయంలో టిడ్కో లబ్ధిదారులకు ఇచ్చిన హామీలను జగన్ ప్రభుత్వం గాలికొదిలేసింది, రెండునెలల్లో రాబోయే ప్రజా ప్రభుత్వం పూర్తిమౌలిక సదుపాయాలు కల్పిస్తుంది. పేదలు కూడా సౌకర్య వంతమైన జీవనం సాగించాలన్న ఉద్దేశంతో అత్యాధునిక టెక్నాలజీతో టిడ్కో ఇళ్లు నిర్మించాం. హైదరాబాద్‌లో విలాసవంతమైన టౌన్‌షిప్‌ల మాదిరిగా టిడ్కో గృహ సముదాయాలను ఏర్పాటు చేశాం. ఈ ప్రభుత్వం వచ్చాక ఎక్కడి పనులను అక్కడే నిలిపివేసింది. 2019లో ఓడిపోయాక నాలో కసి,పట్టుదల పెరిగాయి. ప్రభుత్వానికి సమాంతరంగా సొంత నిధులతో 29సంక్షేమ పథకాలు అమలు చేశాను. తోపుడుబళ్లు, వాటర్ ట్యాంకులు, సిమెంటు బల్లలు, మహిళలకు స్వయం ఉపాధి శిక్షణతోపాటు కుట్టుమిషన్లు, పెళ్లికానుకలు వంటివి ఇచ్చాను. 4.11 సంవత్సరాలు ప్రజలకు చిత్తశుద్ధితో సేవలందించా. గత 25సంవత్సరాలుగా ఇక్కడ అధికారంలో ఉన్న మురుగుడు హనుమంతరావు కుటుంబం, ఆళ్ల రామకృష్ణారెడ్డిలు నేను చేసిన సంక్షేమంలో పదోవంతు కూడా చేయలేదు. ఒకే రాష్ట్రం, ఒకే రాజధాని, జై అమరావతి మా నినాదం. రాబోయే 5ఏళ్లలో పేదరికం లేని మంగళగిరి కోసం అహర్నిశలు కృషిచేస్తా. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, తాగునీరు, రోడ్లు వంటి మౌలికసదుపాయాలు కల్పిస్తా. టిడ్కో రుణాల మాఫీపై చంద్రబాబుతో చర్చించి నిర్ణయం తీసుకుంటాం. మహమ్మారిలా మారి యువతను నిర్వీర్యం చేస్తున్న గంజాయికి అధికారంలోకి వచ్చాక వందరోజుల్లో చెక్‌పెడతామని యువనేత లోకేష్ చెప్పారు.

### లోకేష్ ఎదుట టిడ్కో కాలనీ ప్రజల సమస్యల వెల్లువ

మంగళగిరి టిడ్కో కాలనీ నివాసితులు యువనేత లోకేష్ కు సమస్యలను చెబుతూ... మా కాలనీలో మంచినీటి సమస్య తీవ్రంగా ఉంది, నీటికోసం పక్కన ఉన్న రాజీవ్ గృహకల్ప కాలనీకి వెళితే వారు నీరు పట్టుకోనీయడం లేదు. మా కాలనీలో తాగునీటి కుళాయిలు ఏర్పాటుచేయాలి. కుటీర పరిశ్రమలు ఏర్పాటు చేసి ఉపాధి కల్పించాలి. అంగన్‌వాడీ సెంటర్ ఏర్పాటు చేయాలి. సెప్టిక్ ట్యాంక్ లీకేజి వల్ల దుర్గంధం వెదజల్లుతోంది, నేరుగా కాల్వలోకి వదలడం వల్ల ఇళ్లలో ఉండలేకపోతున్నాం. దోమలబెడద ఎక్కువగా ఉంది. సైడుకాల్వలు సరిగా లేకపోవడంతో వర్షంవస్తే నీరు రోడ్లపైకి వస్తోంది. బాత్రూమ్‌లలో నీటి పైపుల లీకేజి కారణంగా ఇబ్బంది పడుతున్నాం. కాలనీ పక్కనే ఉన్న చెరువు ప్రమాదకరంగా మారింది. మున్సిపాలిటీవారు పట్టించుకోవడం లేదు. ఉమ్మడి కుటుంబాల్లో చాలా మందికి ఇళ్లులేవు.తాగునీటిలో పురుగులు వస్తున్నాయి, కలుషిత నీటివల్ల దురదలతో ఇబ్బంది పడుతున్నాం. ఇసుకలారీ 40వేలు పెట్టి కొనాల్సి వస్తోంది. ఇసుక అందుబాటులో లేకపోవడంతో పనుల్లేక ఇబ్బంది పడుతున్నాం. ప్రభుత్వ ఉద్యోగాలకు నోటిఫికేషన్లు ఇవ్వాలి. యువనేత లోకేష్ స్పందిస్తూ... రెండునెలల్లో ప్రజా ప్రభుత్వం వస్తుంది, అన్ని సమస్యలు పరిష్కరిస్తాం. పూర్తిస్థాయి డిఎస్సీ నోటిఫికేషన్ తోపాటు ప్రతిఏటా జాబ్ క్యాలండర్ ఇస్తాం. మెరుగైన ఇసుక పాలసీతో ఇసుకను అందుబాటులోకి తెచ్చి నిర్మాణరంగానికి గత వైభవం కల్పిస్తాం. ఆర్థికంగా వెనుకబడినవారికి ఈబీసి రిజర్వేషన్లు అమలుచేస్తాం. ఇళ్లులేని వారందరికీ పక్కా ఇళ్లు నిర్మించి ఇస్తాం. మీ బిడ్డలా దీవించి 53,500 మెజారిటీతో నన్ను గెలిపించండి, సమస్యలన్నీ పరిష్కరించి మంగళగిరి ప్రజల రుణం తీర్చుకుంటానని లోకేష్ చెప్పారు.

### యువనేతకు మహానాడు కాలనీవాసుల విన్నపాలు

తాడేపల్లి మహానాడు ప్రాంత వాసులు తాము ఎదుర్కొంటున్న సమస్యలను లోకేష్ దృష్టికి తీసుకువచ్చారు. గంజాయి కారణంగా తమ బిడ్డల భవిష్యత్ నాశనమవుతోందని ఆవేదన చెందారు. పెన్షన్, రేషన్, అమ్మఒడి పథకాల్లో కోతలు విధిస్తున్నారని.. పథకాలు తమకు అందేలా చూడాలని విజ్ఞప్తిచేశారు. తమ ప్రాంతంలో పాఠశాల, కాలేజీ, ఆసుపత్రి నిర్మించాలని కోరారు.

యువనేత లోకేష్ స్పందిస్తూ... ముఖ్యమంత్రి జగన్ ఇంటిపక్కనే గంజాయి విచ్చలవిడిగా లభిస్తోందని, ప్రజాప్రభుత్వం వచ్చిన వంద రోజుల్లో గంజాయికి ఫుల్ స్టాప్ పెడతామన్నారు. ఇటీవల తాడేపల్లిలోని డోలాస్ నగర్‌లో కూడా ఓ మహిళ తన ఇంట్లో మగవాళ్లందరూ గంజాయికి బానిసగా మారారని వాపోయింది. తాడేపల్లి కరకట్టపై రిటైనింగ్ వాల్ నిర్మాణంతో పాటు భూగర్భ డ్రైనేజీ, రోడ్లు, తాగునీటి సౌకర్యం కల్పిస్తాం. ఇళ్ళులేని పేదలందరికీ ఇళ్లు నిర్మించి ఇస్తాం. ఎప్పటి నుండో ఇక్కడే నివసిస్తున్న వారికి శాశ్వత హక్కు కల్పిస్తూ ఇళ్ల పట్టాలు అందిస్తాం. సంక్షేమంలో కోతలు లేకుండా అర్హులందరికీ అందజేస్తాం. మంగళగిరిలో నేను చేసిన మంచి పనులు చూసి ఓటేయాలని లోకేష్ విజ్ఞప్తిచేశారు.









## నేను ఐటి పరిశ్రమలు తెచ్చా...

# కరకట్ట కమల్ చేసిందేమిటి?!

"ఇది గత ప్రభుత్వంలో నేను ఐటి మంత్రిగా పనిచేసినపుడు మంగళగిరి ఎపిఐఐసి ఐటి పార్కులో ఏర్పాటుచేసిన ఐటి పరిశ్రమల సముదాయం. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇక్కడ పరిశ్రమలన్నింటినీ వెళ్లగొట్టి నిర్జీవంగా మార్చేశారు. ప్రతిపక్షంలోకి వచ్చాక కూడా నేను మంగళగిరికి ఒక ఐటి పరిశ్రమను రప్పించి 150మందికి ఉపాధి కల్పించాను. సొంత నిధులతో ప్రభుత్వానికి సమాంతరంగా 29 సంక్షేమ పథకాలు అమలు చేశాను. పదేళ్లు మంగళగిరి ఎమ్మెల్యేగా పని చేసిన ఆర్కే అలియాస్ కరకట్ట కమల హాసన్ చేసిందేమిటి? కొత్తగా కట్టిందేమీ లేకపోయినా పేదల ఇళ్లు కూలగొట్టి రాక్షసానందం పొందారు. పనిచేస్తున్నదెవరో, పూటకో వేషం కడుతూ నాటకాలాడుతున్నది ఎవరో విజ్ఞులైన మంగళగిరి ప్రజలు గుర్తించాలి."

చైతన్యరథం

# జగన్‌రెడ్డి మెడకు చుట్టుకుంటున్న పింఛన్ల పంపిణీ

## వైసీపీ స్వార్థ రాజకీయాలతో ప్రభుత్వ విధులకు వాలంటీర్లు దూరం

## ఎన్నికల కోడ్ ముగిసే వరకు సచివాలయాల్లోనే పింఛన్ల పంపిణీ • మండుటెండల్లో వృద్ధులకు తప్పని తిప్పలు

అమరావతి, చైతన్యరథం: ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి ప్రజా సేవ కంటూ నియమించిన వాలంటీర్ వ్యవస్థను తన పార్టీ కార్యక్రమాలకు సొంత సైన్యంలా వాడుకున్నాడు. ఎన్నికల వేళలోనూ వాలంటర్లనూ తమ పార్టీ ప్రచార కార్యక్రమానికి ఉపయోగించుకున్నాడు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నా యధేచ్ఛగా వాలంటీర్ వ్యవస్థను దుర్వినియోగం చేస్తూ ఓటర్లను ప్రలోభపెట్టడానికి ప్రయత్నించాడు. దీంతో కొందరి వాలంటీర్లపై ఎన్నికల సంఘం చర్యలు కూడా తీసుకుంది. వాలంటరీ వ్యవస్థ దుర్వినియోగంపై సమాజంలోని అన్నివర్గాల నుండి తీవ్రమైన వ్యతిరేత వ్యక్తమైంది.దీంతో సిటజన్స్ ఫోరమ్ ఫర్ డెమోక్రసీ వాలంటరీ వ్యవస్థపై హైకోర్టుకు వెళ్లగా ఈ అంశాన్ని పరిశీలించాలని ఎన్నికల సంఘానికి హైకోర్టు సూచించింది. దీనికి తోడు వాలంటరీ వ్యవస్థపై అన్నివైపుల నుండి వస్తున్న విమర్శలను, జరిగిన ఘటనలను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వ విధులకు వాలంటరీ వ్యవస్థను దూరంగా ఉంచాలని ఎన్నికల సంఘం నిర్ణయించింది.జగన్‌రెడ్డి స్వార్ధరాజకీయాల వల్లే వాలంటీర్లు ప్రజాసేవకు దూరమాయ్యారు. ప్రజలకు సేవ చేయాల్సిన వాలంటీర్లను తన పెరట్లో పని చేసే బానిసలుగా, తన పార్టీ కార్యకర్తల్లా జగన్‌రెడ్డి వాడుకున్నందునే ఎన్నికలసంఘం ఈనిర్ణయం తీసుకోవాల్సి వచ్చింది. వాలంటీర్లు ప్రభుత్వ విధులకు దూరమవ్వడంతో పెన్షన్లతోపాటు ఇతర ప్రభుత్వ పథకాల పంపిణీ, అమలుకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని ఎన్నికల సంఘం సూచించింది. రాష్ట్ర ప్రభుత్వం గ్రామ, వార్డు సచివాలయాల సిబ్బందితో ద్వారా సచివాలయాల్లోనే పెన్షన్లు పంపిణీచేయాలని ఉత్తర్వులు ఇచ్చింది. ఎన్నికల కోడ్ ముగిసే వరకు ఇంటింటికీ పెన్షన్ల పంపిణీ ఉండదని రాష్ట్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. దీంతో మండు టెండల్లో సచివాలయాల వద్ద పడిగాపులు కాయాల్సిన పరిస్థితి వృద్ధులు, వికలాంగులకు ఉత్పన్నమయ్యింది. జగన్‌రెడ్డి దుర్మార్గపు స్వార్థ రాజకీయాల వల్లే ఈ పరిస్థితి ఏర్పడింది. కాలు బయటపెట్టలేని, నడవలేని పింఛన్‌దారులు మండుటెండల్లో సచివాలయాల చుట్టూ తిరాగాల్సివస్తోంది. దీనకంతటికీ కారణం జగన్‌రెడ్డినే పింఛన్‌దారులంతా భావిస్తున్నారు. రానున్న రోజుల్లో పింఛన్ల పంపిణీ ఎలా సాగుతోందో అనే ఉత్కంఠ రాష్ట్రంలో నెలకొంది. మొత్తంగా పింఛన్ల పంపిణీ వ్యవహారం జగన్‌రెడ్డి మెడకు చట్టుకుంది.

### పింఛన్ల పంపిణీపై వైసీపీ విష ప్రచారం: కె.అచ్చెన్నాయుడు



పింఛన్లు పంపిణీ చేయకుండా తెదేపా అడ్డుపడుతోందంటూ వైకాపా విష ప్రచారం చేస్తోందని తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు ఆరోపించారు. వైకాపా నేతలు ఎన్నికల సంఘం ఆదేశాలను వక్రీకరించి వాలంటీర్లకు వాయిస్ మెసేజ్‌లు పంపుతున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు.తెదేపా నేతలు ఫిర్యాదు చేయడం వల్లే పింఛను పంపిణీ నిలిపివేసి నట్లు పెన్షన్ దారులకు చెప్పాలని ఆదేశాలిచ్చారని మండిపడ్డారు. పింఛన్ల రూపంలో ఇవ్వాల్సిన రూ.2వేల కోట్లను బిల్లుల రూపంలో సీఎం జగన్,మంత్రి బుగ్గన తమ అస్మదీయులకు చెల్లించారన్నారు. ఖజానాలో డబ్బు లేకుండా చేసి ఇప్పుడు తమపై అభాండాలు వేస్తున్నారని విమర్శించారు. వాలంటీర్ల వ్యవస్థకు తమ పార్టీ వ్యతిరేకంగా కాదని,ఆవ్యవస్థను కొనసాగిస్తామని, వారికి జీతాలు కూడా పెంచుతామని తమఅధ్యక్షుడు చంద్రబాబు ప్రకటించారని గుర్తుచేశారు. అయితే వాలంటీర్లు ప్రజలకు సేవ చేయాలి కానీ...వైసీపీకి కార్యకర్తల్లా పని చేస్తే మాత్రం ఊరుకునేది లేదని అన్నారు.

## ఇంటింటికీ వెళ్లి పెన్షన్లు అందించాలి

### ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి చంద్రబాబు లేఖ



రాష్ట్రంలో పెన్షన్ల పంపిణీకి ప్రభుత్వం తక్షణమే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు కోరారు. ఈమేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి ఆదివారం లేఖ రాశారు. వాలంటీర్ల ద్వారా పెన్షన్ల పంపిణీపై కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాలు ఉన్న కారణంగా లబ్ధిదారులకు ఇంటింటికీ వెళ్లి నగదు అందించేందుకు ఏర్పాట్లు చేయాలన్నారు. వృద్ధులు, వితంతువులు, ఇతర లబ్ది దారులకు నగదు రూపంలో పెన్షన్ మొత్తం చెల్లించాలని కోరారు. గ్రామ సచివాలయాల ఉద్యోగులు, ఇతర క్షేత్రస్థాయి సిబ్బంది ద్వారా సకాలంలో, ఎటువంటి జాప్యం లేకుండా పెన్షన్ పంపిణీ జరిపేలా చూడాలన్నారు. దీని కోసం సచివాలయ సిబ్బందికి పెన్షన్ మొత్తాన్ని బ్యాంకుల నుంచి తీసుకునివెళ్లే అవకాశమివ్వాలని.దీనికి అనవరం అయిన అనుమతులు ఇవ్వాలని కోరారు. పెన్షన్‌ల పంపిణీకి అవసరం అయిన నిధులు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధం చేయలేదు అనే వార్తలు వస్తున్నాయని అన్నారు. పెన్షన్ల పంపిణీకి అవసరం అయిన నిధులు వెంటనే అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేశారు. గతంలో ఇచ్చిన విధంగా 1 నుంచి 5 తేదీ మధ్య పెన్షన్ల పంపిణీ ప్రక్రియ పూర్తి చేయడానికి అవరమైన యంత్రాంగాన్ని, నిధులను సిద్ధం చేయాలని కోరారు. చంద్రబాబు.. తాను రాసిన లేఖను రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శితోపాటు రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారికి కూడా పంపారు. రాష్ట్రంలో పెన్షన్‌ల పంపిణీకి తగు చర్యలు తీసుకోవాలని సీఈవోను చంద్రబాబు కోరారు.

## వెనువెంటనే పెన్షన్ ఇవ్వకుంటే ఉద్యమిస్తాం

### - దేవినేని ఉమా



ఈరోజు నుంచే అవ్వాతాతలకు పెన్షన్ అందేలా ఏపీ చీఫ్ సెక్రటరీ చర్యలు తీసుకోవాలని, సచివాలయ సిబ్బంది, గ్రామ కార్యదర్శులతో పింఛను పంపిణీ చేసేలా యుద్ధప్రాతిపదికన ఏర్పాట్లు చేయాలని. దీనిపై జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు ఇవ్వాలని టీడీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వర రావు డిమాండ్ చేశారు. వెనువెంటనే పెన్షన్ పంపణీ చేయకుంటే ప్రజల పక్షాన నిలబడి ఉద్యమిస్తామని హెచ్చరించారు. సీఎం జగన్‌రెడ్డి స్వార్థ రాజకీయాల వల్ల ప్రజలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని, ఎన్నికల కోడ్ అమల్లో ఉందని తెలిసీ ఖజానాలో పెన్షన్‌కు డబ్బులు ఉంచకుండా బినామీలకు ఇష్టారాజ్యంగా పంచిపెట్టారని విమర్శించారు. అడ్డగోలు నిర్ణయాల తీసుకుని వేల కోట్లు అస్మదీయులకు, వైసీపీలోని కొందరి నేతలకు ఊడ్చిపెట్టారని విమర్శించారు. ఆదివారం మంగళగిరిలోని టీడీపీ జాతీయ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ స్వర్గీయ నందమూరి తారక రామారావు దేశంలో ఎక్కడాలేని విధంగా మొదటి సారి వృద్ధులకు పెన్షన్ ప్రవేశపెట్టారు. కాళ్లకు చెప్పులు కూడా లేకుండా వృద్ధులు తన చైతన్య రథం వెంట పరుగులు పెడుతుంటే చూసి అన్నగారు చలించిపోయారని, వెంటనే క్యాబినెట్ మీటింగ్ పెట్టి పెన్షన్ పథకాన్ని ప్రవేశపెట్టారని చెప్పారు. ఆ మహానుభావుడు తీసుకున్న విప్లవాత్మకమైన ఈ నిర్ణయం లక్షలమందికి ఆసరాగా నిలిచిందని, చంద్రబాబు రూ. 200 పెన్షన్ ని రూ. 2000 చేశారని, వితంతువులు, డబ్బు కళాకారులు సహా అన్ని వర్గాలకు పింఛను అందించారని తెలిపారు. కానీ నేడు జగన్ రెడ్డి పెన్షన్ తానే కనిపెట్టినట్లు వచ్చి అబద్ధాలు చెబుతున్నాడని దేవినేని ఉమా ధ్వజమెత్తారు.

## ఈసీ మీద వంకతో ఈ నెల పింఛన్లు ఎగ్గొట్టేందుకు జగన్‌రెడ్డి కుట్ర

### టీడీపీ ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి స్వార్థ రాజకీయాల వల్లే పెన్షన్ల పంపిణీ బాధ్యత నుంచి వాలంటీర్లను ఎన్నికల కమిషన్ తప్పించిందని టీడీపీ ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్ పేర్కొన్నారు. ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చాక వాలంటీర్లను రాజకీయ ప్రచారం కోసం వాడొద్దని ఎన్నికలు కమిషన్ పదేపదే స్పష్టంగా చెప్పిందని, అయినప్పటికీ వారి ఆదేశాలను బేఖాతరు చేస్తూ యథేచ్ఛగా నిబంధనలు తుంగలో తొక్కివారిని వైసీపీ ఎన్నికల ప్రచారానికి వాడుకుంటూ ఓటర్లను ప్రలోభపెడుతున్నారని విమర్శించారు. వాలంటీర్లను విధుల నుంచి తప్పించడానికి వైసీపీ నేతలే కారణమన్నారు. రాజకీయ లబ్ధి కోసమే వైసిపి దుష్ప్రచారానికి దిగుతోందన్నారు. ఈసీ సంక్షేమ పథకాలు ఆపమని చెప్పలేదు కదా... కేవలం సంక్షేమ పథకాలు వాలంటీర్ల ద్వారా పంపిణీ చేయొద్దు అనే కదా చెప్పింది అని పేర్కొన్నారు. పింఛన్లు ఇవ్వడం ప్రారంభమైన ఎన్టీఆర్ హయాం నుంచి వాలంటీర్లే పించన్లు ఇస్తున్నారా ? వాలంటీర్లు లేకుండా గతంలో పింఛన్లు ఇవ్వలేదా? ఈసీ మీద వంకతో ఈ నెల పింఛన్లు ఇవ్వకుండా ఎగ్గొట్టి ముసలోళ్ళ నోట్లో మట్టి కొట్టాలన్నదే జగన్ రెడ్డి కుట్ర అని పేర్కొన్నారు. ఒక్క పింఛన్ కూడా ఆగనివ్వమని, చివరి లబ్ధి దారునికి పింఛన్ ఇచ్చే వరకు వైసీపీని వదిలిపెట్టమని సత్యప్రసాద్



హెచ్చరించారు. ఈమేరకు ఆదివారం ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు.

## పెన్షన్లు సక్రమంగా ఇవ్వాల్సిన బాధ్యత సిఎస్‌దే : వర్ల రామయ్య



తాను ఓడిపోబోతున్నాడని తెలుసుకున్న జగన్ రెడ్డి ఎన్ని దొడ్డి దారులు తొక్కినా, దొంగదారులు వెతుక్కొనైనా అధికారాన్ని నిలబెట్టుకోవాలని పాకులాడుతున్నాడని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి వర్ల రామయ్య మండిపడ్డారు. ఆదివారం మంగళగిరిలోని తెదేపా జాతీయ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వర్ల రామయ్య మాట్లాడుతూ"వాలంటీర్లద్వారాపెన్షన్ పంపిణీ చేయడానికి వీలులేదు.వేరే మార్గాల ద్వారా పెన్షన్ పంపిణీ చేయండని సీఎస్‌కి ఎన్నికల కమిషన్ ఉత్తర్వులిస్తే జగన్‌రెడ్డికి ఒళ్ళంతా జెర్రిలు పాకినట్లు అయ్యింది. వాలంటీర్లు లేకపోతే ప్రజలు ఎవ్వరు తనకి ఓటువేయరని, అతనికి విజయంచేదని, వారి మీదే పార్టీ నడుస్తోందని జగన్‌రెడ్డి అనుకుంటున్నాడు.ఇప్పుడ పెన్షన్ పంపిణీలో వాలంటీర్ల పాత్ర లేకపోతే తనపార్టీ ప్రజలకు దూరమవుతోందనే బాధతో జగన్‌రెడ్డి పిచ్చిపిచ్చిగా వ్యవహరిస్తున్నారు. ఎన్నికల కమిషన్ ఇచ్చిన ఆదేశాలకు చంద్రబాబుకు ఏమిటి సంబంధం? చంద్రబాబు చేతిలో కేంద్ర ఎన్నికల కమిషన్ పని చేస్తోందా? వాలంటీర్ల వ్యవహారశైలి ఎన్నికల కమిషన్‌కు నచ్చలేదు. ఆవిధానం సరికాదని ఈసీ ఆదేశాలిచ్చింది. దీనిపై జగన్‌రెడ్డి చెత్త రాజకీయాలు చేస్తున్నాడు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అఫిషియల్ ట్విట్టర్ ఖాతాలో అవ్వాతాతలకు పింఛను అందకుండా చంద్రబాబు చేశాడని తప్పుడు, నీచపు రాజకీయాలు చేస్తున్నారు. పెన్షన్ దారులెవ్వరూ భయపడాల్సిన పని లేదు. వాలంటీర్ల ద్వారా పంపిణీ వద్దంటే ప్రత్యామ్నాయ మార్గాల్లో చేస్తారు. ఒక్కరి పెన్షన్ కూడా పంపిణీ ఆగదు. ఒకవేళ జగన్ రెడ్డి ఆపాలని చూసినా ఆగదు. ఒక్క అవ్వా తాత కూడా ఇబ్బందిపడకూడదని... సక్రమంగా పెన్షన్‌దారులకు పెన్షన్ డబ్బులు చేరాలని ఎన్నికల కమిషన్‌కు మా అధినేత చంద్రబాబు లేఖ రాశారు. ఈ లేఖ చూసైనా జగన్‌రెడ్డి నోటి మీద వేలు వేసుకోవాలి. జగన్‌రెడ్డి మాటలు విని పెన్షన్లు సరిగా అందకుండా కుట్ర చేస్తారేమో! గడప గడపకు వెళ్ళి అవ్వా తాతలకు పెన్షన్లు అందజేసేలా ప్రత్యమ్నాయ మార్గాలు చూడాలని సీఎస్‌కు కూడా లేఖ రాశారు. కానీ తప్పుడు కూతలతో వైసీపీ విర్రవీగిపోతోంది. 1వ తేది నుంచి 5 తేది వరకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసి పెన్షన్ సజావుగా అందేటట్లుగా చూడవలసిన బాధ్యత సీఎస్ జవహర్‌రెడ్డిదే" అని వర్ల రామయ్య హెచ్చరించారు.

చైతన్యరథం

# నాడు కోడికత్తి డ్రామా- నేడు వాలంటీర్ల డ్రామా

## టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి గురజాల మాల్యాద్రి



అమరావతి: ఒకటో తారీఖున పెన్షన్లకు ఇవ్వాల్సిన డబ్బును జగన్‌రెడ్డి తనఅనుకూల కాంట్రాక్టర్లకు మొత్తం ఊడ్చిపెట్టాడని,దీంతో పింఛన్ల సొమ్ములు ఇవ్వ దానికి నేడు ఖజానాలో సరిపడా డబ్బులు లేకుండా పోయాయని, అందుకే జగన్‌రెడ్డి తన దుర్మార్గాన్ని కప్పిపెట్టుకోవడానికి ఎన్నికల కమిషన్‌పైనా, నిమ్మగడ్డ రమేష్‌కుమార్‌పైన దుష్ప్రచారానికి పాల్పడుతున్నాడని టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి గురజాల మాల్యాద్రి విమర్శించారు. గతంలో వివేకా హత్య కేసు, కోడికత్తి కేసు, వెంకటేశ్వర స్వామి పింక్ డైమండ్ లాంటి అంశాల్లో అబద్ధపు ప్రచారాలు చేసి ఎలా డ్రామాలు ఆడారో...ఇప్పుడు వాలంటీర్ల డ్రామా ఆడుతున్నారని, కానీ ప్రజలు వీరి మోసపు మాటలు నమ్మేందుకు సిద్ధంగా లేరని ఆయన పేర్కొన్నారు. టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. పింఛన్ డబ్బులు కాంట్రాక్టర్లకు దోచిపెట్టేసి డబ్బులు లేని కారణంగా 3న పింఛన్ల పంపిణీ అంటూ సాక్షి పత్రికలో రాశారని, ఇప్పుడు వాలంటీర్ల చేత పింఛన్ల పంపిణీని నిమ్మగడ్డ రమేష్, ఎన్నికల కమిషన్ అడ్డుకున్నారని మొసలి కన్నీరు కారుస్తున్నారని ధ్వజమెత్తారు. నాడు గొడ్డలితో క్రూరాతి కూరంగా వైఎస్ వివేకాను నరికేసి గుండె పోటుతో చనిపోయారని సాక్షి పత్రికలో అబద్ధాలు చెప్పారని, అది గుండె పోటు కాదని ప్రజలు గ్రహించిన తర్వాత నారాసుర రక్త చరిత్ర అని మరో అబద్ధం చెప్పారని, గొడ్డలి వేటు వెనుక అవినాష్ రెడ్డి, అతని వెనుక తాడేపల్లి ప్యాలెస్ ఉందని తెలిసిన తర్వాత ఇప్పుడు సునీతా రెడ్డి హత్యే చెయించిందని కట్టు కథలు అల్లుతున్నారని, అలాగే వాలంటీర్ల విషయంలోనూ టీడీపీపైన అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని అన్నారు. కోడి కత్తితో హత్యా ప్రయత్నం వెనుక టీడీపీ నేతలు ఉన్నారని, తిరుమల వెంకటేశ్వరుని పింక్ డైమెండ్ చంద్రబాబు వద్ద ఉందని...ఇటువంటి అబద్ధాలన్నీ చెప్పి ప్రజలను తప్పు దారి పట్టించి తర్వాత రాష్ట్రాన్ని అడ్డగోలుగా లూటీ చేశారని, మరోసారి ఎన్నికల ముందు పింఛన్ల పంపిణీపై వైసీపీ నేతలు, సాక్షి మీడియా అబద్ధాలను ప్రచారంలో పెడుతున్నారని, అయితే ఈసారి ప్రజలు వీరి అబద్ధాలను నమ్మే స్థితిలో ప్రజలు లేరని మాల్యాద్రి పేర్కొన్నారు.

### పింఛన్ల పంపిణీకి పది రోజులు ఎందుకు?: ధూళిపాళ్ల నరేంద్ర కుమార్



అమరావతి: పింఛన్ల పంపిణీపై వైసీపీ ప్రభుత్వం కేవలం రాజకీయ లబ్ధి కోసమే దురుద్దేశపూర్వకంగా వ్యవహ రిస్తోందని టీడీపీ మాజీ శాసనసభ్యుడు, సీనియర్ నేత ధూళిపాళ్ల నరేంద్రకుమార్ పేర్కొన్నారు. 1.65 లక్షల మంది సచివాలయం సిబ్బంది 60లక్షల పెన్ష న్లు పంచడమంటే ఒక్కొక్కరు 40మందికి ఇవ్వా లని, ఒక గ్రామంలో, ఒక వార్డులో 40 మందికి ఇంటి దగ్గర కెళ్ళి ఇవ్వడానికి 10రోజులు కావాలని ప్రధాన కార్యదర్శి చెప్పడం రాజకీయ ప్రేరేపిత మైనదని తెలిపారు. దీనిపై వెంట ఎన్నికల కమిషన్ ను చర్యలు తీసుకోవాలని కోరారు. సచివాలయ సిబ్బంది ఇంటి ఇంటికీ వెళ్లి లబ్ధిదారులకు ఫించన్లు అందించేలా ఆదేశాలివ్వాలని డిమాండ్ చేశారు.

'ఎక్స్'లో దేశ వ్యాప్తంగా రెండవ స్థానంలో ట్రెండ్ అవుతున్న

## ఏపీకి డ్రైవర్ బాబు

అమరావతి, చైతన్యరథం: ఏపీకి డ్రైవర్‌బాబు అనే హ్యాష్‌ట్యాగ్ 'ఎక్స్'లో దేశవ్యాప్తంగా రెండో స్థానంలో ట్రెండ్ అవుతోంది. బాబుతోనే యువతకు ఉద్యోగాలు అనీ , బాబుతోనే యువత భవిష్యత్తు బాగుంటుందనే విశ్వాసానాన్ని ప్రజలు 'ఎక్స్' వేదికగా వెలిబుచ్చుతున్నారు. జగన్మోహన్‌రెడ్డి వల్ల అతలాకుతలమైన రాష్ట్రాన్ని కేవలం చంద్రబాబు మాత్రమే గాడిలో పెట్టగలరని వేల సంఖ్యలో నెటిజన్లు ట్వీట్ చేస్తున్నారు.

## అచ్చెన్నాయుడికి మాతృ వియోగం

*సంతాపం వ్యక్తం చేసిన చంద్రబాబు, లోకేష్*



టెక్కలి, చైతన్యరథం: తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడికి మాతృ వియోగం కలిగింది. శ్రీకాకుళం జిల్లా కోటబొమ్మాళి మండలం నిమ్మాడలోని స్వగృహంలో కళావతమ్మ(90) ఆదివారం కన్నుమూశారు. కొంతకాలంగా వయోభారంతో అనారోగ్యం బారిన పడ్డారు. ఆమెకు నలుగురు కుమారులు, ముగ్గురు కుమార్తెలు కాగా... పెద్ద కుమారుడు ఎర్రన్నాయుడు 12 ఏళ్ల క్రితం రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. భర్త దాలినాయుడు 15ఏళ్ల క్రితం కన్నుమూశారు. రెండో కుమారుడు హరివరప్రసాద్ కోటబొమ్మాళి పీఏసీఎస్ అధ్యక్షుడిగా పనిచేశారు. మూడో కుమారుడు ప్రభాకర్ డీఎస్పీగా పనిచేస్తున్నారు. అచ్చెన్నాయుడు తెదేపా రాష్ట్ర అధ్యక్షుడిగా ఉన్నారు. కళావతమ్మ మృతి పట్ల తెదేపా అధినేత చంద్రబాబు, జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్, తెలంగాణా టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు నందమూరి సుహాసిని, తదితరులు సంతాపం తెలిపారు. కళావతమ్మ మృతి బాధాకరమని, ఆమె ఆత్మకు శాంతి కలగాలని భగవంతున్ని ప్రార్థించారు. కింజరాపు కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు.

## వైకాపా రాక్షస పాలనలో ప్రజలంతా బాధితులే: పురందేశ్వరి



అమరావతి, చైతన్యరథం: వైకాపా రాక్షస పాలనలో ప్రజలంతా ప్రభుత్వ బాధితులేనని భాజపా రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి విమర్శించారు. ఎన్నికల ముంగిట నా బీసీ అంటూ సీఎం జగన్ అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. నా బీసీ అనేది జగన్ పెదాలపై తప్ప గుండెల్లో లేదని దుయ్యబట్టారు. విజయవాడలోని పార్టీ రాష్ట్ర కార్యాలయంలో జరిగిన ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సమావేశానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. బీసీలపై కనీస సానుభూతి లేని ఈ ప్రభుత్వం, ఈ ముఖ్యమంత్రి కొనసాగడం అవసరమా? అని ప్రశ్నించారు. రాష్ట్రంలో ప్రతి ఒక్కరిపైనా రూ. 8 లక్షల రుణ భారం ఉందన్నారు. ఇవన్నీ చాలవన్నట్టుగా సచివాలయం, రాష్ట్రంలో గనులు కూడా తనఖా పెడుతున్నారని విమర్శించారు. పైగా ప్రభుత్వ ఆస్తులు తనఖా పెట్టకూడదని రాజ్యాంగంలో ఎక్కడైనా ఉందా? అని ఎదురు ప్రశ్నిస్తున్నారని మండిపడ్డారు. మద్యం నియంత్రణ అని చెప్పి... ఏరులై పారించారని ధ్వజమెత్తారు.

# గ్రామ, వార్డు సచివాలయాల్లో పింఛన్ల పంపిణీ

- ఎన్నికల కోడ్ ముగిసే వరకు ఇదే స్థితి
- నగదు రూపంలో పింఛన్ల పంపిణీ
- అధార్ గుర్తింపు తప్పనిసరి
- గ్రామ, వార్డు సచివాలయాల సిబ్బందికి పంపిణీ బాధ్యత
- ఉత్తర్వులు విడుదల చేసిన సెర్ప్

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో పింఛన్ల పంపిణీపై ప్రభుత్వం స్పష్టతనిచ్చింది. ఎన్ని కల కోడ్ ముగిసే వరకు ఇంటింటికీ పింఛ న్ల పంపిణీ ఉండదని గ్రామీణ పేదరిక నిర్మూలనా సంస్థ(సెర్ప్) ఉత్తర్వులు జారీ చేసింది.గ్రామ,వార్డు సచివాలయ సిబ్బంది తో సచివాలయాల్లోనే పంపిణీ చేయాలని అధికారులకు ఆదేశాలు జారీచేసింది. ఎన్ని కల కోడ్ కారణంగా వాలంటీర్ల ద్వారా పింఛన్లు పంపిణీ చేయకూడదని స్పష్టం చేసింది.పింఛను లబ్ధిదారులు ఆధార్ లేదా ఇతర గుర్తింపు కార్డు తీసుకెళ్లాలని సెర్ప్ సూచించింది. గ్రామీణ ప్రాంతాల్లో పంచా యతీ కార్యదర్శి, వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్‌కు, పట్టణ ప్రాంతాల్లో వార్డ్ అడ్మి నిస్ట్రేటివ్ సెక్రటరీలు, వార్డ్ వెల్ఫేర్ డెవలప్ మెంట్ సెక్రటరీలకు బ్యాంకుల నుండి డబ్బులు తీసుకెళ్లే అనుమతినిస్తూ ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు అధికారిక లేఖలను అందజేస్తారు. వీరు బ్యాంకుల నుండి నగదును డ్రా చేసి గ్రామ, వార్డు సచివాలయ సిబ్బందికి అందజేస్తారు. వారు ఆ మొత్తాన్ని నగదు రూపంలో లబ్ధి దారులను గ్రామ, వార్డు సచివాలయాల్లో ఆధార్ ఐడెంటిఫికేషన్ ద్వారా గుర్తించి పంపిణీ చేస్తారు. ఒక వేళ ఆధార్ ఐడెం టిఫికేషన్ పనిచేయని పక్షంలో రియల్‌టైమ్ బెనిఫిషియరీ ఐడెంటిఫికేషన్ సిస్టమ్ ద్వారా పెన్షన్ పంపిణీ చేస్తారు. ప్రతిరోజూ పెన్షన్ పంపిణీ చేయగా మిగిలిన డబ్బును లెక్క కట్టి గ్రామ, వార్డు సచివాలయ సిబ్బంది పై అధికారులకు అందజేయాల్సి ఉంటుంది. తమ సూచించిన నిబంధనలకు విరుద్ధంగా ఎవరు ప్రవర్తించినా కఠినంగా శిక్షిస్తామని సెర్ప్ హెచ్చరించింది.

పింఛన్లు సహా అన్ని నగదు పంపిణీ పథకాలకు వాలంటీర్లను దూరంగా ఉంచా లని కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశించిన విషయం తెలిసిందే. ఎన్నికల నియమావళి ముగిసే వరకు వారి వద్ద ఉన్న పరికరాల ను (మొబైల్స్/టాబ్లెట్స్/ఇతర) జిల్లా ఎన్ని కల అధికారుల వద్ద డిపాజిట్ చేసుకోవా లని స్పష్టంచేసింది. అమల్లో ఉన్న పథకా లకు సంబంధించిన ప్రయోజనాలను ప్రభుత్వ సాధారణ ఉద్యోగుల ద్వారా అందించేందుకు వీలుగా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని రాష్ట్రప్రభుత్వానికి సూచించింది. వాలంటీర్ల పనితీరుపై వెల్లువెత్తుతున్న ఫిర్యాదులు, పత్రికల్లో వస్తున్న కథనాలతో పాటు హైకోర్టు తీర్పు నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు కేంద్ర ఎన్నికల సంఘం కార్యదర్శి సంజయ్‌కుమార్ శనివారం ఇచ్చిన ఆదేశాల్లో పేర్కొన్నారు. వాలంటీర్లు అధికార పార్టీకి అనుకూలంగా వ్యవహరిస్తున్నారని, వారిని ఎన్నికల విధులకు దూరంగా ఉంచాలని సిటిజన్స్ ఫర్ డెమోక్రసీ దాఖలు చేసిన పిటిషన్‌పై హైకోర్టు తీర్పును ప్రస్తావించారు. ఎన్నికల ప్రచారంలో పాల్గొనవద్దని సీఈసీ ఆదేశించినా కొందరు వాలంటీర్లు పెడచెవిన పెడుతున్నారు. వైకాపా అభ్యర్థులకు ఓటేయాలని ప్రచారం చేస్తున్నారు. కొన్నిచోట్ల వైకాపా నేతలే వారిపై ఒత్తిడి తెస్తున్నారు. మరికొన్ని చోట్ల రాజీనామాలు చేయించి మరీ ప్రచారానికి తీసుకెళుతున్నారు. దీంతో వారిని నగదు పంపిణీ ప్రయోజనాలకు దూరంగా ఉంచాలని కేంద్ర ఎన్నికల సంఘం నిర్ణయించింది.

### పిఠాపురంలో నా గెలుపు చరిత్రలో నిలిచిపోవాలి: పవన్ కళ్యాణ్



పిఠాపురం, చైతన్యరథం: వైకాపా కుట్రలు, కుతంత్రాలను సమర్థంగా ఎదు ర్కోవాలని పార్టీ శ్రేణులకు జనసేన అధి నేత పవన్ కల్యాణ్ దిశానిర్దేశం చేశారు. కాకినాడ జిల్లా పిఠాపురంలో ఎన్డీయే కూటమి కార్యకర్తలతో ఆయన సమావేశ మయ్యారు. పోలింగ్ ముగిసే వరకు క్షేత్ర స్థాయిలో కలిసి పనిచేయాలని కోరారు. వర్మ త్యాగం గొప్పదన్న పవన్... ఆయన ఉన్నత స్థానంలో ఉండేలా చూస్తానని హామీ ఇచ్చారు. "నేను రాష్ట్ర ప్రజల కోసం తగ్గాను. చంద్రబాబు చాలా అను భవజ్ఞుడు. అందరూ కలిసి రాష్ట్రాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఏర్పడింది. చంద్రబాబుని జైల్లో పెట్టినప్పుడు తెలుగు తమ్ముళ్ల బాధ నన్ను కదిలించింది. తెదేపా ఎంతో సమర్థవంతమైన పార్టీ. స్ట్రక్చర్ కలిగిన పార్టీని నడపడం అంత సులువు కాదు. జనసేన దగ్గర స్ట్రక్చర్ లేదు కానీ బలం ఉంది. ఆ బలం స్ట్రక్చర్ కలిసి ముందుకు వెళితేనే రాష్ట్రాన్ని కాపాడుకోగలం. ఎన్డీయే కూటమి అభ్య ర్థులను గెలిపించాల్సిన బాధ్యత అందరి పైనా ఉంది. నా కోసం పిఠాపురం మాజీ ఎమ్మెల్యే వర్మ తన సీటు త్యాగం చేసి నా గెలుపునకు సహకరిస్తాననడం శుభ పరి ణామం. చంద్రబాబు చెప్పారు నేను చేస్తా...అని ఒకే మాటచెప్పారు. ఒంటరి గా పోరాడి గెలిచే దమ్మున్న నాయుడు వర్మ. కానీ, రాష్ట్రం బాగుపడాలని మంచి ఉద్దేశంతో ఆయన సీటు త్యాగం చేయ డం శుభ పరిణామం. తెదేపా, భాజపా హక్కులకు, రాజకీయ మనుగడకు ఇబ్బ ంది లేకుండాపనిచేస్తాం.జనసేన, తెదేపా నాయకుల మధ్య ఏమైనా ఇబ్బందులు ఉంటే సర్దుకుపోవాలి. పిఠాపురంలో నా గెలుపు చరిత్రలో నిలిచిపోవాలి. ఆ బాధ్యత వర్మకు అప్పగిస్తున్నా" అని పవన్ అన్నారు.

## మరో అభ్యర్థిని ప్రకటించిన జనసేన

విశాఖ, చైతన్యరథం: జనసేనపార్టీ మరో అభ్యర్థిని ప్రకటించింది. విశాఖపట్నం దక్షి ణ శాసనసభ స్థానం జనసేన అభ్యర్థిగా సీహెచ్ వంశీకృష్ణ శ్రీనివాస యాదవ్ పేరు ను పార్టీ అధ్యక్షుడు పవన్ కల్యాణ్ ఖరారు చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా పిఠాపురం నియోజకవర్గంలో పర్యటిస్తున్న ఆయన... ఆదివారం ఉదయం పార్టీ ముఖ్యులతో వివిధ అంశాలపై చర్చిం చారు. ప్రచార కార్యక్రమాలు, కూటమిలో భాగంగా పార్టీల మధ్య సమన్వయం తదితర అంశాలపై సమీక్షించారు. ఈ క్రమంలో విశాఖ దక్షిణ స్థానం అభ్యర్థిని ప్రకటించారు. భాజపా, తెదేపాతో పొత్తు లో భాగంగా జనసేనకు 21 అసెంబ్లీ, రెండు లోక్‌సభ స్థానాలు కేటాయించిన విషయం తెలిసిందే. ఇప్పటివరకు 19 అసెంబ్లీ స్థానాలకు, రెండు ఎంపీ స్థానా లలకు అభ్యర్థులను ఆ పార్టీ ప్రకటిం చింది. అవనిగడ్డ, పాలకొండ శాసనసభ స్థానాలకు అభ్యర్థులను ప్రకటించాల్సి ఉంది.

చైతన్యరథం

# జగన్‌రెడ్డి హామీలు-ముఖ్యమంత్రి మోసాలు

## చిత్తూరు జిల్లాకు మొండి చేయి

**వంచన అధ్యాయంగా మిగిలిన జగన్ పాదయాత్ర ◆ మరో మోసం చేయడానికి జగన్ రెడ్డి బస్సుయాత్ర**

**అమలుకు నోచుకోని 85 శాతం గత హామీలు ◆ జిల్లాకు ఇచ్చిన 27 హామీల్లో 95% ఫెయిల్**

ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి 'మేమంతా సిద్ధం' పేరుతో సాగిస్తున్న బస్సు యాత్ర రేపు ఉమ్మడి చిత్తూరు జిల్లాలోకి ప్రవేశించనుంది. ఈ జిల్లాలో రెండు రోజుల పాటు బస్సు యాత్ర చేయనున్న జగన్‌రెడ్డి చిత్తూరు, మదనపల్లె, పూతలపట్టు, చంద్రగిరి మీదుగా తిరుపతి వరకు పర్యటించనున్నారు. ఎన్నికలకు ముందు జరుగుతున్న ఈ యాత్రలో ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి పలు అబద్ధాలను వల్లెవేస్తూ ప్రజలను ఓట్లడుగుతున్నారు. ఈ సందర్భంగా గత ఎన్నికలకు ముందు నాటి ప్రతిపక్ష నాయకుడిగా జగన్‌రెడ్డి రాష్ట్ర ప్రజలకు, అదేవిధంగా ఉమ్మడి అనంతపురం జిల్లా ప్రజలకు ఇచ్చిన హామీలు, అధికారంలోకి వచ్చాక వాటిని అమలు చేయకుండా మోసం చేసిన వైనాన్ని ఒక్కసారి గుర్తు చేసుకోవడం అవసరం.

### విశ్వసనీయత కోల్పోయిన జగన్ రెడ్డి

2019 ఎన్నికలకు ముందు నవరత్నాలతో కూడిన తమ మేనిఫెస్టో లోను, పాదయాత్ర సందర్భంగా పలు ప్రాంతాల్లో ప్రజల స్థానిక అవసరాల నిమిత్తం జగన్ రెడ్డి మొత్తంగా 730 హామీలిచ్చారు. ఇందులో చెప్పిన మేరకు కేవలం 21 హామీలనే (మొత్తంలో 3శాతం) అమలు చేశారు. మరో 88 హామీలను (12శాతం) పాక్షికంగా అమలు చేశారు. మిగిలిన 621 హామీలను (85 శాతం) పూర్తిగా గాలికొదిలేశారు.

### స్థానిక హామీల అమలులో 97 శాతం వైఫల్యం

గత పాదయాత్ర సందర్భంగా జగన్మోహన్ రెడ్డి 13 ఉమ్మడి జిల్లాల ప్రయోజనాల కోసం మొత్తం 480 హామీలిచ్చారు. అత్యంత దారుణంగా వీటిలో కేవలం 3 మాత్రమే (0.63 శాతం) అమలుకు నోచుకున్నాయి. మరో 9 (1.88 శాతం) పాక్షికంగా అమలుకాగా మిగిలిన 468 హామీలను (97.50 శాతం) జగన్ రెడ్డి పూర్తిగా విస్మరించి తన మాటలకు ఎటువంటి విలువ ఉండదని తానే చెప్పుకున్నారు.

### చిత్తూరు జిల్లాకు మొండిచేయి

గత పాదయాత్రలో ఉమ్మడి చిత్తూరు జిల్లాకు సంబంధించి జగన్ రెడ్డి మొత్తం 27 హామీలివ్వగా అందులో గత ఐదేళ్లలో ఒకటి పూర్తిగా, ఒకటి పాక్షికంగా మాత్రమే అమలయ్యాయి. 25 హామీలు అంటే 95 శాతం హామీలు అమలుకు నోచుకోలేదు. చిత్తూరు జిల్లాలకు జగన్‌రెడ్డి ఇచ్చిన హామీల్లో అమలు కాని హామీల వివరాలు:

1. చిత్తూరు జిల్లాకు హంద్రీనీవా నీళ్లు ఇస్తా 2. ఫ్లోరైడ్ సమస్య పరిష్కరిస్తా 3.తంబళ్లపల్లెలో వేరుశనగ, చెరకు, మామిడి, టమాట పంటలకు గిట్టుబాటు ధర కల్పిస్తాం. 4.తంబళ్లపల్లె, పెద్దమాండ్యం మండలాలకు అయువు పట్టిన పెద్దేరు ప్రాజెక్ట్‌ను అభివృద్ధి చేస్తాం. 5. చిన్నేరు దబ్బులగుట్ట ప్రాజెక్టుతో భూములు కోల్పోయినవారికి నష్టపరిహారం అందిస్తాం. 6. జానపద కళాకారులను ఆదుకుంటాం. 7.మల్లయ్య కొండ మైనింగ్‌ను అడ్డుకుంటాం. 8.జిల్లాకోక చేనేత పార్క్ ఏర్పాటు చేస్తా 9.చేనేతలకు ఐసీఐసీఐ లాంబార్డ్ కార్డు ఇస్తా 10.మగ్గం షెడ్లు, చేనేత పార్క్‌లను ఏర్పాటు చేస్తాం. 11. పుంగనూరులో నెలకొన్న ప్రతి సమస్యను పరిష్కరిస్తా 12.పుంగనూరు డిపోకు బస్సులు కేటాయిస్తాం. 13. కోళ్లకుంటవారిపల్లె రిజర్వాయర్‌ను, సమ్మర్ స్టోరేజ్ ట్యాంకును నిర్మిస్తాం 14. బీడీ కార్మికులకు గిట్టుబాటు కూలి లభించేలా చర్యలు 15. పైడిపాలెం ప్రాజెక్ట్ పూర్తి చేస్తాం 16. కుప్పంను అన్ని విధాలుగా తీర్చిదిద్దుతా 17. గండికోట నుండి లిఫ్ట్ ద్వారా చిత్రావతికి కృష్ణానది నీళ్లు తెస్తా 18. అనంతపురం జిల్లా మధ్య కెనాల్ ద్వారా చిత్తూరుకు నీళ్లిస్తా 19. సదుంలో 30 పడకల ఆసుపత్రి నిర్మిస్తా 20.పుంగనూర్‌లో కోళ్లకుంటావారిపల్లె రిజర్వాయర్ పూర్తిచేస్తా 21.పుంగనూర్‌లో ముస్లిం మైనార్టీల సమస్యలు పరిష్కరిస్తాం. 22. శ్రీకాళహస్తిలో విమానాశ్రయం కోసం పేదల నుండి తీసుకున్న భూములను తిరిగి ఇప్పిస్తా. 23. భూ రికార్డులను ప్రక్షాళన చేయిస్తాం. 24. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల భూములకు అండగా ఉంటా 25. ఉద్యోగాలు లేని వారికి శ్రీసిటీలో ఉద్యోగాలు కల్పిస్తాం.

### ఏ ముఖం పెట్టుకొని ఓట్లడుగుతున్నారు?

పైన పేర్కొన్న ఏ ఒక్క హామీని కూడా అనంతపురం జిల్లా ప్రజలకు అమలు చేయలేదు. రాష్ట్ర స్థాయిలో ఇచ్చిన హామీలను కూడా జగన్‌రెడ్డి అమలు చేయలేదు. అధికారంలోకి వచ్చిన వారం రోజుల్లోనే సీపీఎస్ ను రద్దు చేస్తానని ముఖ్యమంత్రి అయ్యాక.. తూచ్.. పొరపాటున ఆ హామీ ఇచ్చానని నాలుక మడతేశాడు. మద్యపానాన్ని నిషేదించిన తరువాతే ప్రజలనుంచి మరలా ఓట్లు అడుగుతానన్న జగన్ రెడ్డి మాట తప్పి, మడమ తిప్పి తానే పెద్ద సారా వ్యాపారిగా మారి వేలాది కోట్లు గడించి ప్రజల జీవితాలతో చెలగాటమాడాడు. పింఛన్లు, విద్యాదీవెన, వసతి దీవెన, చేయూత, ఆసరా వంటి ఇతర పథకాల్లో పలు షరతులు పెట్టి లబ్ధిదారుల సంఖ్యను భారీగా కుదించాడు. మరి ఇప్పుడు ఏ ముఖం పెట్టుకొని ఓట్లడుగుతున్నారని బస్సు యాత్ర సందర్భంగా ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

# ఢిల్లీలో ఇండియా కూటమి భారీ ర్యాలీ

**ఐదు డిమాండ్లను ముందుకు తెచ్చిన నేతలు**



న్యూఢిల్లీ: ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం ఇండియా కూటమి నేతలు ఢిల్లీలోని రామ్‌లీలా మైదానంలో భారీర్యాలీ నిర్వహించారు. పెద్దఎత్తున వివిధ పార్టీల నేతలు హాజరై తన బలాన్ని చూపిం చారు. ర్యాలీ అనంతరం నిర్వహించిన సభలో కాంగ్రెస్ పార్టీకి చెందిన సోనియా గాంధీ, రాహుల్‌గాంధీ,ప్రియాంకా గాంధీ, మల్లిఖార్జున్ ఖర్గే, సమాజ్‌వాదీ పార్టీ నుండి అఖిలేష్ యాదవ్, ఆర్‌జేడీ నుండి తేజస్వీ యాదవ్, ఎన్‌సీపీ నుండి శరద్‌పవార్, ఆప్ నుండి భగవత్‌సింగ్ మాన్, సునీతా కేజ్రీవాల్, సిపిఎం నుండి సీతారాం ఏచూరి, శివసేన నుండి ఉద్ధవ్ ఠాక్రే, నేషనల్ కాన్ఫరెన్స్ నుండి ఫరూక్ అబ్దుల్లా ఇంకా ఇతర పార్టీల నుండి నేతలు హాజరయ్యారు.ప్రధానంగా ఐదు డిమాండ్లను నేతలు ముందుకు తెచ్చారు.

వెనువెంటనే ఢిల్లీ ముఖ్య మంత్రి అరవింద్ కేజ్రీవాల్‌ను, జార్ఖండ్ మాజీ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్‌ను విడుదల చేయాలని డిమాండ్‌చేశారు. రాజకీయ పార్టీల ఆర్థిక మూలాలను దెబ్బకొట్టే చర్యలు మానుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

ఎన్నికల బాండ్లకు సంబంధించి సుప్రీం కోర్ట్ నియమించే కమిటీతో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఈ ఎన్నికల్లో బీజేపీ మళ్లీ గెలిస్తే రాజ్యాంగాన్ని మార్చుతుందని, దేశం తగలబడిపోతుందని రాహుల్ గాంధీ అన్నారు. ప్రజాస్వామ్యం కావాలో, నిరంకుశత్వం కావాలో ప్రజలు తేల్చుకోవాల్సిన అవసరం ఉందన్నారు.

## బీజేపీ 200 సీట్లను కూడా దాటలేదు: మమతా బెనర్జీ సవాల్



కోల్‌కతా: పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ మరోసారి బీజేపీపై మండిపడ్డారు. లోక్‌సభ ఎన్నికల్లో 400కు పైగా సీట్లు గెలుస్తామని బీజేపీ చెబుతోందని, అయితే 200 మార్కును దాటాలని ఆ పార్టీకి తాను సవాల్ చేస్తున్నానని అన్నారు. 2021 అసెంబ్లీ ఎన్నికల్లో బెంగాల్‌లో 200కు పైగా సీట్లు సాధిస్తామని బీజేపీ ప్రగల్భాలు పలికిందని,అయితే కేవలం 77 సీట్లకే పరిమితమయ్యారని విమర్శించారు. తల గాయం నుంచి కోలుకున్న మమతా బెనర్జీ అనంతరం తొలిసారి బహిరంగంగా మాట్లాడారు. టీఎంసీ అభ్యర్థి మహువా మొయిత్రాకు మద్దతుగా కృష్ణానగర్‌లో ఆదివారం జరిగిన ఎన్నికల ర్యాలీలో ఆమె ప్రసంగించారు. బీజేపీకి వ్యతిరేకంగా గళం విప్పినందున ఆమెపై దుష్ప్రచారం చేసి లోక్‌సభ నుంచి బహిష్కరించారని అన్నారు. కాగా, పౌరసత్వ సవరణ చట్టాన్ని (సీఏఏ)ను బెంగాల్‌లో అమలు చేయడాన్ని తాను అనుమతించబోనని మమతా బెనర్జీ స్పష్టం చేశారు. సీఏఏకు దరఖాస్తు చేయడం వల్ల విదేశీయులుగా మారతారని అన్నారు. అందుకే సీఏఏ కోసం దరఖాస్తు చేయవద్దని ప్రజలను ఆమె హెచ్చరించారు. 'చట్టబద్ధమైన పౌరులను విదేశీయులుగా మార్చడానికి సీఏఏ ఒక ఉచ్చు. మేం బెంగాల్‌లో సీఏఏ, ఎన్ఆర్సీని అనుమతించబోం'అని అన్నారు. మరోవైపు ప్రతిపక్షాల కూటమి 'ఇండియా' బ్లాక్‌లో భాగస్వామ్య పార్టీలైన కాంగ్రెస్,సీపీఎంపై మమతాబెనర్జీ మండిపడ్డారు.'పశ్చిమ బెంగాల్‌లో 'భారత' కూటమి లేదు. బెంగాల్‌లో సీపీఎం, కాంగ్రెస్ కలిసి బీజేపీ కోసం పనిచేస్తు న్నాయి' అని ఆరోపించారు.

## పేస్‌తో పడగొట్టిన ఢిల్లీ.. చెన్నై వరుస విజయాలకు బ్రేక్



ఐపీఎల్ 17వ సీజన్‌లో ఢిల్లీ క్యాపిటల్స్ బోణీ కొట్టింది. ఐదు సార్లు ఛాంపియన్ చెన్నై సూపర్ కింగ్స్ హ్యాట్రిక్ ఆశలపై నీళ్లు చల్లుతూ భారీ విజయం సాధించింది. బ్యాటింగ్, బౌలింగ్, ఫీల్డింగ్.. అన్ని విభాగాల్లో అదరగొట్టి చెన్నైని 20 పరుగుల తేడాతో చిత్తు చేసింది. భారీ ఛేదనలో ఖలీల్ అహ్మద్(21 పరుగులకు రెండు వికెట్లు) చెన్నై టాపార్డర్‌ను కూల్చగా.. ముకేశ్ కుమార్(21 పరుగులకు మూడు వికెట్లు) మిడిలార్డర్ పని పట్టాడు. అజింక్యా రహానే(45) ఒంటరి పోరాటానికి, మాజీ కెప్టెన్ ధోనీ(37నాటౌట్),జడేజా(21 నాటౌట్) మెరుపులు తోడైనా ఓటమి తప్పలేదు.

ఐపీఎల్‌లో బోణీకొట్టని ఢిల్లీ హ్యాట్రిక్ ఓటమి తప్పించుకుంది. కీలక పోరులో సంచలన ప్రదర్శనతో చెన్నైకి చెక్ పెట్టింది. భారీ ఛేదనలో చెన్నై చెన్నై సూపర్ కింగ్స్‌ను ఖలీల్ అహ్మద్ ఆదిలోనే హడలెత్తించాడు. వరుస ఓవర్లలో రుతురాజ్ గైక్వాడ్(1), రచిన్ రవీంద్ర(2)లను ఔట్ చేశాడు. ఆ తర్వాత అజింక్యా రహానే(45), డారిల్ మిచెల్(34)లు కీలక భాగస్వామ్యం నిర్మించారు. దాంతో, బంతి అందుకున్న ముకేశ్ కుమార్ చెన్నైని ముంచాడు. ఒకే ఓవర్లో వరుస బంతుల్లో రహానే (45), రిజ్వీ(1)లను వెనక్కి పంపాడు. అప్పటికీ 15ఓవర్లకు స్కోర్.. 112/5.

సిక్సర్ల శివం దూబే(18) క్రీజులో ఉండడంతో పంత్ పేసర్లతో అటాక్ చేయించి ఫలితం రాబట్టాడు. గత రెండు మ్యాచుల్లో నాటౌట్‌గా సీఎస్కేను గెలిపించిన దూబేను ముకేశ్ ఔట్ చేసి ఢిల్లీని గెలుపు వాకిట నిలిపాడు. ఆఖర్లో జడేజా(21 నాటౌట్), ధోనీ(37 నాటౌట్)లు పోరాడినా ఓటమి తప్పించలేకపోయారు. ఆఖరి ఓవర్లో 41 రన్స్ అవసరం కాగా.. మొదటి బంతికి ధోనీ బౌండరీ బాదాడు. ఆ తర్వాత సిక్సర్, ఆఖరి బంతికి సిక్సర్.. 20 రన్స్ వచ్చాయంతే.

### ఓపెనింగ్ హిట్

టాస్ గెలిచి బ్యాటింగ్‌కు దిగిన ఢిల్లీకి ఓపెనర్లు డేవిడ్ వార్నర్(52), పృథ్వీ షా(43)లు శుభారంభమిచ్చారు. తావివ్వకుండా తొలి వికెట్‌కు 93 రన్స్ జోడించారు. ఈ జోడీని ముస్తాఫిజుర్ విడదీశాడు. ఆ కాసేపటికే జడేజా ఓవర్లో షా.. ధోనీకి చిక్కాడు. మార్ష్(18)ను పథిరన సూపర్ యార్కర్‌తో బౌల్డ్ చేయడంతో ఢిల్లీ స్కోర్ నెమ్మదించింది.

### పంత్ అర్ధ సెంచరీ

అయితే.. కెప్టెన్ పంత్ ఎంటరయ్యాక ఢిల్లీ స్కోర్ బోర్డు పరుగులెత్తింది. పథిరణ వేసిన 19వ ఓవర్లో పంత్ చితక్కొట్టాడు. వరుసగా 6,4,4, బాది అర్ధ శతకం సాధించాడు. పునరాగమనం తర్వాత ఫామ్ చాటుకున్న పంత్‌కు ఇది తొలిఫిఫ్టీ కావడం విశేషం. నాలుగో బంతికి భారీషాట్ ఆడబోయిన పంత్..గైక్వాడ్ చేతికి చిక్కాడు. ఆ తర్వాత అభిషేక్ పొరెల్(9 నాటౌట్),అక్షర్ పటేల్(7 నాటౌట్)లు జట్టుస్కోర్ 180 దాటించారు.

### వార్నర్ అరుదైన ఘనత

వార్నర్ ఈ మ్యాచ్‌లో అరుదైన ఘనతకు చేరువయ్యాడు. టీ20ల్లో 110వ అర్ధ శతకం నమోదు చేశాడు. ఈ ఫీట్‌తో వెస్టిండీస్ దిగ్గజం క్రిస్ గేల్ రికార్డు సమం చేశాడు. విరాట్ కోహ్లి(101), బాబర్ ఆజాం(98)లు వరుసగా రెండు, మూడో స్థానాల్లో కొనసాగుతున్నారు

పుణ్యభూమి నా దేశం నమో నమామి

## సంపాదకీయం

### బూమరాంగ్!!

# ఫాసిజం పడగ నీడన...

వాలంటీర్లు ఓటర్లను ప్రభావితం చేస్తున్నారు. ఇలా చెయ్యడం 171 బిసి చాప్టర్ 9 ప్రకారం చట్ట విరుద్ధం, వాలంటీర్లను ఎన్నికల విధులకు, రాజకీయ కార్యకలాపాలకు దూరంగా ఉంచాలని ఎన్నికల కమిషన్, న్యాయస్థానం స్పష్టమైన ఆదేశాలిచ్చినా క్షేత్రస్థాయిలో అమలు కావడం లేదు. ఎన్నికల కమిషన్ ఆదేశాలను బేఖాతరు చేస్తున్నారు. విధి నిర్వహణలో అలసత్వం వహిస్తే సహించేది లేదని అధికారులు తరచూ చెబుతున్నా ఆచరణలో మాత్రం దానికి భిన్నంగా వ్యవహరిస్తున్నారు.

-వీరకొండ ప్రసాద్

పార్టీని గెలిపించాలని మంత్రులు, ఎమ్మెల్యేలు బహిరంగంగానే వాలంటీర్లను ఆదేశిస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా వాలంటీర్లతో సర్వే చేయిస్తున్నారు. పార్టీ ఎమ్మెల్యేలు మంత్రుల ప్రోద్బలంతో వాలంటీర్లకు ఓటరు స్లిప్పులు ఇచ్చి, ప్రభావితం చేసే విధంగా ప్రయత్నాలు జరుగుతున్నప్పటికీ ఈ విషయాలను కమిషన్ తీవ్రంగా పరిగణించి తగు చర్యలు తీసుకోవడం లేదు. రాబోయే ఎన్నికల్లో ఎలాగైనా గెలిచేందుకు వైసిపి నేతలు అడ్డదార్లు తొక్కుతున్నారు. ఒక్కొక్క వాలంటీర్‌కు నగదు, కొన్నిచోట్ల రూ.గవేల విలువైన సైన్ కుక్కర్, స్టీల్ వాటర్ బాటిల్ సెట్, స్టీల్ హాట్ బాక్స్ సెట్, టీ గ్లాసుల సెట్లు నాలుగు రకాల వస్తువులను బ్యాగులో పెట్టి వైసిపి నాయకులు వాలంటీర్లకు అందజేస్తున్నారు.

## మాటకు మాట

ఎన్నికల తరువాత బిజెపిలో టిడిపి, జనసేన కలిసిపోతాయి: విజయసాయిరెడ్డి





కామ్రేడ్: కూటమి విచ్ఛిన్నం కోసం వైసిపి కష్టపడుతున్నట్లున్నారు. పాపం ఏదేదో మాట్లాడుతున్నారు...

వి.సా.రె: ఎన్నికల తర్వాత టిడిపి పార్టీ ఉండదు.

కా.మే: ప్రభుత్వం ఉంటుంది..

కా.మే: రాజకీయమంటే -నాకు దృష్టిలో నేను, మీ దృష్టిలో పోటీ. రాజకీయం చేయడానికి రాజకీయాన్ని విడవాలా?

వి.సా.రె: చంద్రబాబుకు ఇది ఆఖరి ఎన్నిక.

కా.మే: తరువాత ఎన్నికల నాటికి ఆయన పార్టీయే ఉండదుగా..

వి.సా.రె: టిడిపికి సిద్ధాంతాలు, విధివిధానాలు లేవు.

కా.మే: పార్టీలోకి వచ్చే ఆలోచన ఉందా? యేంటి?

# మనం చేసిన త్యాగం వృథా పోకూడదు : పరిటాల శ్రీరామ్

- ధర్మవరం వాడు మొండివాడు.. మాట ఇస్తే ఎంత దూరమైనా వెళ్తాడు
- సత్య కుమార్‌ని గెలిపించాల్సిన బాధ్యత మనదే
- ముదిగుబ్బ మండల నాయకులకు పరిటాల శ్రీరామ్ పిలుపు



ధర్మవరం (చైతన్యరథం): ధర్మవరం వాడు అంటే ఎంత మొండి వాడు అన్నది ప్రస్తుతం అందరికీ అర్థమవుతోందని.. వాడు మాట ఇస్తే ఎంత దూరమైనా వెళ్తాడని టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. ముదిగుబ్బ మండల తెలుగుదేశం పార్టీ నాయకులతో ఆయన సమావేశం అయ్యారు. కూటమి అభ్యర్థిగా సత్యకుమార్‌ను ప్రకటించిన నేపథ్యంలో పరిటాల శ్రీరామ్ తెలుగుదేశం పార్టీ నాయకులతో సమావేశం అయ్యారు. ఇన్ని రోజులు మనం గ్రామాలకు వెళ్లి ఎంతో కష్టపడి పని చేశామని శ్రీరామ్ గుర్తు చేశారు. ఒకప్పుడు తెలుగుదేశం పార్టీ జెండా పట్టుకోవాలని భయపడే పరిస్థితి నుంచి దాదాపు గెలుపు అంచుల వరకు వచ్చామని.. కానీ కొన్ని అనుకోని పరిస్థితుల్లో టికెట్ బిజెపికి పోయిందన్నారు. ఇది నాతోపాటు నాయకులు, కార్యకర్తలకు కూడా చాలా బాధ కలిగించిందన్నారు. అయినప్పటికీ మనం మాట ఇచ్చి సత్య కుమార్ ను ఇక్కడికి తీసుకొచ్చామని.. ఇప్పుడు ఆయన్ని గెలిపించాల్సిన బాధ్యత కూడా మనదేనని శ్రీరామ్ అన్నారు. కేవలం సింబల్ మాత్రమే మారిందని మనం గతంలో ఇచ్చిన హామీలు, భరోసాలు అన్ని అలాగే ఉన్నాయన్నారు. ఏ ఒక్కరి విషయంలో మాట తప్పే ప్రసక్తే లేదని అన్నారు. ధర్మవరం చరిత్రలో మొట్టమొదటిసారి ఒక బీసీ అభ్యర్థి ఎన్నికల బరిలో నిలబడుతున్నారని.. దీనిని దృష్టిలో ఉంచుకొని నియోజకవర్గంలో ఉన్న బీసీలంతా సత్యకుమార్‌కు మద్దతు తెలపాలన్నారు. ఒక జాతీయ స్థాయిలో ఉన్న సత్యకుమార్ ధర్మవరం రావడం మనకు ఎంతో మంచి జరిగిందన్నారు. ఇక్కడ బిజెపి సింబల్ కొత్త అయిన నేపథ్యంలో దానిని ప్రజలకు వివరించాల్సిన బాధ్యత కూడా మనమే తీసుకోవాలన్నారు. మనం చేసిన త్యాగం వృథా పోకూడదని.. సత్యకుమార్ ను గెలిపిస్తేనే మనం చేసిన త్యాగానికి న్యాయం జరుగుతుందని శ్రీరామ్ అభిప్రాయపడ్డారు. ఇక్కడ అభ్యర్థి మాత్రమే మారారని మిగిలినవన్నీ అలాగే ఉంటాయని అన్నారు. మధ్యలో మనల్ని పక్కదారి పట్టించే మాటలు మాట్లాడే వారు చాలామంది ఉంటారని... అలాంటి వాటిని పట్టించుకోవద్దన్నారు. రాప్తాడులో ఉన్న శ్రీరామ్ వేరు ధర్మవరం వచ్చిన తర్వాత ఉన్న శ్రీరామ్ వేరు అని ఆయన అన్నారు. కార్యకర్తకు ఏదైనా ఇబ్బంది కలిగితే మళ్లీ పాత శ్రీరామ్ కూడా బయటికి వస్తాడని అన్నారు. ధర్మవరంలో మరోసారి రాక్షసుడి పాలన రాకుండా పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. కేవలం 40 రోజులు మాత్రమే సమయం ఉందని... ఇప్పటినుంచే క్షేత్రస్థాయికి వెళ్లాలని శ్రీరామ్ సూచించారు. ముస్లిం మైనార్టీలకు కొన్ని అపోహలు ఉన్నాయని... అలాంటి వాటిని ఏవి మనసులో పెట్టుకోవద్దని శ్రీరామ్ భరోసా ఇచ్చారు. మీకు ఏదైనా సమస్య వస్తే అది శ్రీరామ్‌ని దాటి రావాలన్నారు. ఇప్పటికే ధర్మవరం పేరు ఢిల్లీ వీధిలో వినిపించిందని.. ఇక సత్య కుమార్ గెలిస్తే... ధర్మవరం తెలుగుదేశంపార్టీ నాయకులు మాట ఇస్తే అది నిలబెట్టుకుంటారనే అభిప్రాయం... ఢిల్లీ వీధుల్లో ఉంటుందని శ్రీరామ్ అన్నారు.

## అరాచక పాలనను గద్దె దించాలి



గుంటూరు (చైతన్యరథం): రాష్ట్రంలో అరాచక పాలన సాగిస్తున్న జగన్ ప్రభుత్వాన్ని గద్దె దించడమే లక్ష్యంగా టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి ఆవిర్భవించిందని తెలుగుదేశం పార్టీ గుంటూరు నగర అధ్యక్షులు డేగల ప్రభాకర్ పేర్కొన్నారు. ఈసీ సంక్షేమ పథకాలు ఆపమని చెప్పిందా అని ప్రశ్నించారు.సంక్షేమ పథకాలు వాలంటీర్ల ద్వారా పంపిణీ చేయొద్దు అనే కదా చెప్పిందని తెలిపారు.ప్రభుత్వ ఖజానాలో చిల్లి గవ్వ లేదని,పెన్షన్లు ఇవ్వలేకనే జగన్ కొత్త నాటకానికి తెరతీసారని విమర్శించారు. ఈసీ మీద వంకతో ఈ నెల పెన్షన్లు ఇవ్వకుండా ఎగ్గొట్టి ముసలోళ్ళ నోట్లో మట్టి కొట్టాలన్నదే జగన్ రెడ్డి కుట్ర అని ఆరోపించారు.జగన్ మరోసారి అధికారంలోకి రావడానికి ఇప్పటికే వారి బ్యాచ్‌లను సూట్‌కేసులతో దింపారన్నారు. మద్యం ఇసుక గంజాయి మాఫియా ముఠాలను పెంచి పోషిస్తూ ప్రజాధనాన్ని లూటీ చేస్తున్నారని మండిపడ్డారు.స్వాతంత్రానికి ముందు ప్రజలు పడ్డ కష్టాలని, మళ్లీ వైసీపీ ప్రభుత్వంలో ఎదుర్కొన్నారని విమర్శించారు.రానున్న ఎన్నికల్లో కూటమి విజయానికి ప్రతిఒక్క నాయకుడు, కార్యకర్త తమవంతు పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. అందరు వీలైనంతమేరకు క్షేత్రస్థాయిలో పనిచేసేలా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని కోరారు. ఆంధ్రప్రదేశ్ సంక్షేమం, మరింత అభివృద్ధి దిశగా వైసీపీ సర్కారును గద్దె దించడమే లక్ష్యంగా కూటమి శ్రేణులు పనిచేయాలని పిలుపునిచ్చారు.

## కాలవ ఆధ్వర్యంలో చేరికలు



రాయదుర్గం 23వ వార్డు వైసీపీ కౌన్సిలర్ పద్మజ దంపతులు టిడిపిలోకి చేరారు. ఆదివారం ఉదయం టిడిపి అభ్యర్థి కాలవ శ్రీనివాసులు పార్టీ కండువా కప్పి సాదారంగా పార్టీలోకి ఆహ్వానించారు. వీరితో పాటు 25 కుటుంబాలు వైసిపి నుండి టిడిపిలోకి చేరాయి. పార్టీలో చేరిన వారి వివరాలు శ్రీనివాసులు, సతీష్ కుమార్, గంగాధర్,సీన, ఎర్రిస్వామి, గంగాధర్, భీమా, అనిల్, తిప్పస్వామి, నగేష్, వేణు, ప్రసన్న, వెంకటేష్, ప్రకాష్, గోవింద తదితరులు పాల్గొన్నారు.

## ఖజానా ఖాళీ అవటంతోనే పెన్షన్ ఇవ్వలేని దుస్థితి !

- డబ్బులన్నీ కాంట్రాక్టర్లు కట్టబెట్టి పెన్షనర్లకి మొండి చేయి చూపిన జగన్!
- నెపాన్ని తెలుగుదేశం పార్టీపైన నెట్టే ప్రయత్నం
- టీడీపీ నేత సప్తగిరి ప్రసాద్ మండిపాటు



చిత్తూరు (చైతన్యరథం): రాష్ట్ర ఖజానా మొత్తం ఖాళీ అయిందని ఉన్న డబ్బులన్నీ కూడా జగన్మోహన్ రెడ్డి సర్కార్ నిబంధనలకు విరుద్ధంగా దాదాపు రూ.2,000 కోట్ల కాంట్రాక్టర్లకు కట్టబెట్టిందని టీడీపీ అధికార ప్రతినిధి సప్తగిరి ప్రసాద్ ఆగ్రహం వ్యక్తం చేవారు. ఏప్రిల్ ఒకటో తేదీన పెన్షన్ ఇవ్వలేని స్థితిలో జగన్ సర్కార్ ఉందని అన్నారు. ఖజానా ఖాళీ అవటంతో కుంటి సాకులు చెబుతుందని మండిపడ్డారు.

కేంద్ర ఎన్నికల కమిషన్ వాలంటీర్లని పెన్షన్లు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నవద్దని సూచన చేసింది కానీ... పెన్షన్లు పంపిణీ చేయవద్దని ఎక్కడ చెప్పలేదనే విషయాన్ని జగన్ సర్కార్ గుర్తుపెట్టుకోవాలన్నారు. ఒకటవ తేదీ నాటికి సచివాలయం సిబ్బంది, పంచాయతీ సెక్రటరీలు, వీఆర్వోలు, ప్రభుత్వ ఉద్యోగులచే పెన్షన్లు పంపిణీ చేయడానికి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలి. కానీ డబ్బులు లేకపోవడంతో, ఖజానా ఖాళీగా ఉండటంతో జగన్మోహన్‌రెడ్డి ఈరోజు అవ్వ తాతలకు పెన్షన్లు ఇవ్వలేని పరిస్థితిలో ఉన్నాని బేద పలుకులు పలుకుతున్నారని అన్నారు. ఈ నెపాన్ని తెలుగుదేశం పార్టీ పైన నెట్టేసి చేతులు దులుపుకోవాలని వాయిస్ మెసేజ్ ల ద్వారా సందేశాలు పంపుతున్నారు. ముఖ్యంగా జగన్మోహన్ రెడ్డి ఖజానా మొత్తాన్ని తన ప్రచార ఆర్భాటం కోసం, సిద్ధం సభల కోసం, హోర్డింగుల కోసం కటౌట్లు, స్టిక్కర్ల కోసం విచ్చలవిడిగా ఖర్చు చేసి, ఖజానాని కాళీ చేశారని అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మేలుకొని ఏప్రిల్ ఒకటో తేదీ నాటికి ప్రత్యామ్న ఏర్పాట్లు ద్వారా ఇంటి వద్ద పెన్షనర్ లకు పెన్షన్ అందించే విధంగా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

## సగర కుల అభివృద్ధి టీడీపీతోనే సాధ్యం



పామర్రు (చైతన్యరథం): భవన నిర్మాణ కార్మికులుగా, మట్టి పనులు చేసుకుంటూ బ్రతికే సగర సోదరులకు సామాజికంగా, రాజకీయంగా, ఆర్థికంగా అండగా నిలిచే ఏకైక పార్టీ తెలుగుదేశం మాత్రమేనని పామర్రు తెలుగుదేశం పార్టీ అభ్యర్థి వర్ల కుమార్ రాజా పేర్కొన్నారు. పామర్రు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సగర నాయకుల సమావేశంలో పాల్గొన్నారు. మట్టి పనులు చేసుకుంటూ, సంచార జీవితం గడిపే సగర సోదరులకు తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుదు అండగా ఉంటుంది. ఇప్పటికే సగర కులస్తులకు సామాజిక న్యాయం సమాజంలో గౌరవం కల్పించే లక్ష్యంతో గతంలో అనేక జీవోలు ఇచ్చింది. అవమానపరిచేలా ఉండే పదాల వినియోగాన్ని నిషేధిస్తూ ఉత్తర్వులు ఇచ్చింది. కార్పొరేషన్ ఏర్పాటు చేసి నిధులు ఇచ్చింది. ఇప్పుడు కూడా జనాభా దామాషా ప్రకారం నిధులు, రోడ్లు భవనాల నిర్మాణ కాంట్రాక్టులని సగర సోదరులకు ఇచ్చేందుకు డిక్లరేషన్ కూడా ప్రకటించారు. రాష్ట్రంలో టిడిపి అధికారంలోకి వస్తేనే బడుగు బలహీన వర్గాలకు సామాజిక న్యాయం జరుగుతుందని వర్ల కుమార్ రాజా పేర్కొన్నారు. టీడీపీ బీసీ సాధికార సమితి ప్రధాన కార్యదర్శి వీరంకి వెంకట గురుమూర్తి మాట్లాడుతూ.. జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక బడుగు బలహీన వర్గాలపై దాడులు తప్ప వారి అభివృద్ధికి ఏనాడు ఎలాంటి చర్యలు తీసుకున్నది లేదు. వేలాది మంది బీసీలపై దాడులు దౌర్జన్యాలకు పాల్పడ్డారు. బీసీల ఆస్తులు లాక్కున్నారు. తప్పుడు కేసులు పెట్టి వేధించారు. కష్టాన్ని నమ్ముకుని బ్రతికే సగర సోదరులకు జగన్ రెడ్డి చేసింది ఏమీ లేదని ధ్వజమెత్తారు.

చైతన్యరథం

# రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించే డ్రైవర్ కావాలి

- ఆ డ్రైవర్‌గా చంద్రబాబు మాత్రమే సరైన వ్యక్తని ప్రజలు అంటున్నారు
- పింఛన్ల సొమ్మును సొంత కాంట్రాక్టర్లకు ఊడ్చిపెట్టారు
- ఒకటో తేదీన ప్రభుత్వ ఉద్యోగుల ద్వారా పింఛన్లు పంపిణీ చేయాలి
- మాజీ మంత్రి పరిటాల సునీత డిమాండ్



రాప్తాడు (చైతన్యరథం): అధ్వాన్న పరిస్థితిలో ఉన్న రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు నడిపించాల్సిన డ్రైవర్ మనకు కావాలని ఆ డ్రైవర్ చంద్రబాబు మాత్రమేనని మాజీ మంత్రి పరిటాల సునీత అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా చెన్నేకొత్తపల్లి మండలం, గంగినేపల్లి గ్రామంలో ఆమె మాట్లాడుతూ.. అనుభవం, బాధ్యత ఉన్న నేతగా మన కోసం చంద్రబాబు నాయుడు చేసే పోరాటంలో మనం, ప్రజలందరూ అండగా నిలవాలన్నారు. తాను డ్రైవర్ అయ్యి రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు నడిపిస్తారన్నారు. జగన్ అసమర్థ, అవినీతి పాలనతో రాష్ట్రంలో అభివృద్ధి నిలిచిపోయిందని.. అన్ని రాష్ట్రాలు జట్ స్పీడ్‌తో దూసుకుపోతుంటే మన రాష్ట్రం వెనుక బడిపోయిందన్నారు.

మన సులభమైన, సౌకర్యవంతమైన ప్రయాణానికి మన చంద్రబాబు మాత్రమే సరైన డ్రైవర్ అని అభిప్రాయపడ్డారు. మహిళలూ ఆర్టిసి బస్సులో ఉచిత ప్రయాణమే కాదు... మీ జీవన ప్రయాణంలోను చంద్రన్నే మీకు డ్రైవర్‌గా ఉంటారన్నారు. మరోవైపు ఒకటో తేదీన పింఛన్లు పంపిణీ చేసేందుకు నిధులు లేక ఆ నెపాన్ని ఎన్నికల కమిషన్ మీదకు నెట్టుతున్నారని సీఎం జగన్‌పై తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. పింఛన్ల సొమ్మును సొంత కాంట్రాక్టర్లకు ఊడ్చిపెట్టారని విమర్శించారు. ప్రభుత్వ ఉద్యోగుల ద్వారా యుద్ధప్రాతిపదికన పింఛన్ల పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. ఒకటో తారీఖున పెన్షన్లకు ఇవ్వాల్సిన డబ్బును జగన్‌రెడ్డి తన అనుకూల కాంట్రాక్టర్లకు మొత్తం ఊడ్చిపెట్టాడన్నారు.

దీంతో పింఛన్ల సొమ్ములు ఇవ్వడానికి నేడు ఖజానాలో సరిపడా డబ్బులు లేకుండా పోయాయన్నారు. అందుకే జగన్‌రెడ్డి తన దుర్మార్గాన్ని కప్పిపెట్టుకోవడానికి ఎన్నికల కమిషన్ పైనా, నిమ్మగడ్డ రమేష్ కుమార్‌పై దుష్ప్రచారానికి పాల్పడుతున్నాడని ధ్వజమెత్తారు. వాలంటీర్లను ప్రజాసేవా కార్యక్రమాలకు కాకుండా.. వారిని వైసీపీ కార్యక్రమాలకు వాడుకుంటూ దుర్వినియోగం చేశారని... వాలంటీర్లు ఎన్నికల కోడ్ ఉల్లంఘించే విధంగా చేసి వందల మందిని సస్పెన్షన్లకు, వారిపై క్రిమినల్ కేసుల నమోదుకు జగన్‌రెడ్డి కారకుడయ్యాడన్నారు.

వైసీపీ కార్యక్రమాల్లో పాల్గొనకుండా ప్రజాసేవ మాత్రమే చేసే వాలంటీర్లను రాబోయే తెలుగుదేశం ప్రభుత్వం కొనసాగిస్తుందని పరిటాల సునీత స్పష్టం చేశారు.

## రాష్ట్రాన్ని రాతియుగం నుంచి స్వర్ణయుగంవైపు నడిపించే సారధి చంద్రబాబు

జగ్గయ్యపేట (చైతన్యరథం): శ్రీకాళహస్తిలో నిర్వహించిన ప్రజాగళం సభలో చంద్రబాబు తనను తాను డ్రైవర్‌గా అభివర్ణించారు. ప్రజలను రాతియుగం నుంచి స్వర్ణయుగం వైపు నడిపించే డ్రైవర్‌ని తాను అని చెప్పారు. అనుభవం, బాధ్యత ఉన్న నేతగా మన కోసం చంద్రబాబునాయుడు చేసే పోరాటంలో మనం అండగా ప్రజలందరూ అండగా నిలవాలి అని మాజీమంత్రి, ఎన్టీఆర్ జిల్లా టీడీపీ అధ్యక్షుడు నెట్టెం రఘురాం వ్యాఖ్యానించారు. జగన్ అసమర్థ, అవినీతి పాలనతో రాష్ట్రంలో అభివృద్ధి నిలిచిపోయింది. అన్ని రాష్ట్రాలు జట్ స్పీడ్‌తో దూసుకుపోతుంటే మన రాష్ట్రం వెనుక బడిపోయింది. జగన్‌రెడ్డి రివర్స్ పాలనతో ప్రజలు జీవితాలు రివర్స్ అయ్యాయి. మన అందరి కోసం దార్శనికుడు చంద్రబాబు కృషి చేస్తున్నారు. ప్రజలందరి కోసం నిలబడే



నాయకుడు చంద్రాబాబు నాయుడు. మిమ్మల్ని ముందుకు తీసుకు వెళ్లే బాధ్యత తీసుకుంటారని అన్నారు. యువతకు భవితకు బాబు హామీ ఇస్తున్నారని, యువత భవిత మన బాబు బాధ్యత అని నెట్టెం రఘురాం పేర్కొన్నారు. యువత చంద్రబాబుతో కలిసి ముందుకు రావాలన్నారు. మన సులభమైన, సౌకర్యవంతమైన ప్రయాణానికి బాబు గారే డ్రైవర్. మహిళలూ ఆర్టిసి బస్సులో ఉచిత ప్రయాణమే కాదు... మీ జీవన ప్రయాణం లోను మీ చంద్రన్నే మీకు డ్రైవర్. మిమ్మల్ని భద్రంగా, క్షేమంగా, సాధికారత వైపు శర వేగంగా తీసుకుపోయే బాధ్యత చంద్రబాబు నాయుడుది. రాష్ట్ర ప్రజలకు హామీ ఇస్తున్నా, రాష్ట్ర భవిష్యత్ ప్రయాణానికి అనుభవం ఉన్న డ్రైవర్‌గా మారి అభివృద్ధి వైపు మిమ్మల్ని తీసుకు వెళతా అని మాట ఇస్తున్నా అని చంద్ర బాబు హామీ ఇవ్వడం సంతోషంగా ఉంద ని నెట్టెం రఘురాం వ్యాఖ్యానించారు.

## అగ్నిప్రమాద బాధితులకు అండగా సవితమ్మ



పెనుకొండ (చైతన్యరథం): గోరంట్ల మండలం కేంద్రంలో నివాసం ఉంటున్న అంజనప్ప, రామక్కలకు చెందిన పూరిగుడిసె గత శనివారం అగ్నిప్రమాదం చోటుచేసుకోగా పూరి గుడిసె పూర్తిగా కాలిపోయింది. దీంతో కుమార్తె పెళ్లి కోసం దాచుకున్న, నగదు, బంగారంతో పాటు ఇంట్లో ఉన్న టీవీ, సైకిల్ బీరువాలోని, బట్టలు సామాగ్రి అంతా కాలిపోయాయి. దీంతో ఆకుటుంబం కట్టుబట్టలతో రోడ్డుపైకి వచ్చింది. విషయం తెలుసుకున్న టీడీపీ నేత సవితమ్మ వారి పరిస్థితి చూసి చలించిపోయారు. తాము అధికారంలోకి వచ్చిన వెంటనే పక్కా ఇళ్లు నిర్మించి ఇస్తామని హామీ ఇచ్చారు. రోజువారి ఖర్చుల కోసం కొంత నగదు ఇచ్చారు. టీడీపీ అండగా ఉంటుందని వారికి భరోసా కల్పించారు.

## బీసీలకు టీడీపీతోనే న్యాయం



జంగారెడ్డిగూడెం (చైతన్యరథం): టీడీపీ ఆధ్వర్యంలో నిర్వహించిన జయహో బిసి సమావేశం స్థానిక ఆలపాటి గంగాభవాని కళ్యాణమండపంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి దాసరి శ్యామ్ చంద్ర శేషు అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా చింతలపూడి నియోజకవర్గ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి సొంగా రోషన్ కుమార్ పాల్గొని మాట్లాడారు. బీసీలకు 50 ఏళ్లకే రూ.4,000 పెన్షన్, బీసీ రక్షణ చట్టం, 5 ఏళ్లలో లక్షా యాభై వేల కోట్ల రూపాయల నిధులు కేటాయింపు, 34 శాతానికి రిజర్వేషన్లు తదితర అంశాలను హామీలుగా మేనిఫెస్టో రూపొందించడం జరుగుతోందని, బీసీ సాధికారత టీడీపీతోనే సాధ్యమని అన్నారు. వచ్చే ఎన్నికల్లో టీడీపీని గెలిపించాలని ఆయన కోరారు. ఈకార్యక్రమంలో బీసీసెల్ రాష్ట్ర కార్యదర్శి చిట్టిబోయిన రామలింగేశ్వరరావు, చిత్రోజు తాతాజీ, తూటికుంట దుర్గారావు, రాము, రావూరి కృష్ణ, మండవ లక్ష్మణరావు, చేను ప్రసాద్, ఈర్ని సూరిబాబు, మనికల సూరిబాబు, మూర్తి, తెలగారపు జ్యోతి, జనసేన అధ్యక్షుడు పీర్లు, కన్నా కృష్ణ తదితరులు పాల్గొన్నారు

## త్వరలోనే ప్రజా ప్రభుత్వం ఏర్పాటు ఖాయం : బీసీ జనార్థన్ రెడ్డి

బనగానపల్లె (చైతన్యరథం): నియోజకవర్గానికి చెందిన పలువురు వైసీపీ కార్యకర్తలు ఆపార్టీని వీడి టీడీపీలో చేరారు. వారికి నియోజకవర్గ టీడీపీ నేత బీసీ జనార్ధన్ రెడ్డి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాష్ట్రంలో అతిత్వరలోనే మన ప్రజా ప్రభుత్వం ఏర్పాటు కాబోతుందన్నారు. అందరం కలిసి చంద్రబాబును ముఖ్యమంత్రిగా చేసుకుందామని పిలుపునిచ్చారు. టీడీపీ అధినేత చంద్ర బాబుతోనే రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం సాధ్యమన్నారు. రాష్ట్ర ప్రజల సంక్షేమమే కోసమే చంద్రబాబు టీడీపీ కూటమి ఏర్పాటు చేశారన్నారు. టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు సమష్టిగా పనిచేసి టీడీపీని గెలిపించాలని కోరారు. ఎన్డీఏ కూటమితోనే రాష్ట్ర, భావితరాల భవిష్యత్ ఆధారపడి ఉందన్నారు. పోలవరం ప్రాజెక్టు, రాజధాని అమరావతి పూర్తికావాలన్నా, రాష్ట్రానికి కొత్త పరిశ్రమలు, యువతకు ఉద్యోగాలు రావాలన్నా కూటమితోనే సాధ్యమన్నారు. టీడీపీ అధికారంలోకి వస్తే చంద్రబాబు సంపదను సృష్టించి రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు పరుగులు పెట్టి స్తారన్నారు. వైసీపీ పాలనలో కనీసం ఉద్యోగులకు నెల నెలా జీతాలు, పెన్షన్లు అందించలేని నిస్సహాయ స్థితిలో ప్రభుత్వం ఉందన్నారు. ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలపై దాడులు అధికంగా జరుగుతున్నాయని, శాంతి భద్రతలు దారి తప్పాయన్నారు. ఒక్కచాన్స్‌పేరుతో అధికారంలోకి వచ్చి రాష్ట్రంలో అన్నివ్యవస్థలను నిర్వీర్యం చేసిన జగన్మోహనరెడ్డి రాక్షసపాలన అంతమొందించడానికి టీడీపీ, బీజేపీ, జనసేన పార్టీలు పొత్తు పెట్టుకున్నాయన్నారు. టీడీపీ లో చేరిన ప్రతీ ఒక్కరికి సముచిత స్థానం ఉంటుంది అన్నారు. టీడీపీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని కోరారు. పార్టీని గెలిపించి చంద్రబాబుని ముఖ్యమంత్రిని చేయడంకోసం ప్రతి గ్రామంలో అహర్నిశలు కష్టపడి పనిచేయాలన్నారు.



# బీసీల అభ్యున్నతి టీడీపీతోనే : ఆదిమూలం



సత్యవేడు (చైతన్యరథం): బీసీల అభ్యున్నతి టీడీపీతోనే సాధ్యమని సత్యవేడు టీడీపీ అభ్యర్థి, ఎమ్మెల్యే ఆదిమూలం పేర్కొన్నారు. నాగలాపురంలో ఆదివారం ఓ కళ్యాణ మండపంలో మండల టీడీపీ అధ్యక్షుడు శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో జయహో బీసీ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే మాట్లాడుతూ..... రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాలను వైసిపి ప్రభుత్వం నా బీసీలు, నా ఎస్సీలు అంటూనే నిలువునా ముంచారని ఆవేదన వ్యక్తం చేశారు. బీసీలు, దళితులను రాజకీయంగా సామాజికంగా ఎదగనీయకుండా కుట్రలతో అడ్డుకుంటున్నారని ఆరోపించారు. నియోజకవర్గంలో సహజ వనరుల దోపిడీని తాను ప్రశ్నించినందుకే పెత్తందారు పెద్దిరెడ్డి కుట్రపన్ని తనకు వైసీపీలో టికెట్ రానీయకుండా అడ్డుకున్నారని విమర్శించారు. ఎలక్షన్ నోటిఫికేషన్ కూడా రాకముందే తన నియోజకవర్గాన్ని వదిలేసి దళిత నియోజకవర్గంలో అభ్యర్థులను వెంటబెట్టుకుని తిరుగుతూ ఆయన పడుతున్న తండాలు చూస్తుంటే హాస్యాస్పదంగా ఉందన్నారు. మళ్లీ వైసీపీ గెలిస్తే నియోజకవర్గంలో మంత్రి పెద్దిరెడ్డి పెత్తనంతో ప్రజలు అవస్థలు పడాల్సి వస్తుందని తెలిపారు. విద్యార్థులు మేధావులు మేల్కొని పెద్దిరెడ్డి బారి నుండి నియోజకవర్గాన్ని కాపాడుకుందాం అని పిలుపునిచ్చారు. ధర్మానికి అధర్మానికి, అవినీతికి అభివృద్ధికి మధ్య జరుగుతున్న యుద్ధంలో ప్రజలు టీడీపీ పక్షాన నిలబడి చంద్రబాబును గెలిపించుకుందామని ఆ పార్టీ కార్యకర్తలకు నాయకులకు పిలుపునిచ్చారు. తెలిసో తెలియకో తను చేసిన చిన్న చిన్న పొరబాటులను మన్నించి జరుగుసున్న ఎన్నికల సంగ్రామంలో అంతా ఒక్కటిగా సైన్యమై కదులుదామని కోరారు

# చంద్రబాబు సారథ్యంతోనే సంక్షేమం, సాధికారిత

- సూపర్ సిక్స్ పథకాలపై ప్రచారంలో పాల్గొన్న ప్రత్తిపాటి



చిలకలూరిపేట (చైతన్యరథం): రాష్ట్ర ప్రజలకు నిజమైన సంక్షేమాన్ని అందించి వారిని సాధికారిత వైపు నడిపించగలిగిన ఏకైక నాయకుడు చంద్రబాబునాయుడు మాత్రమే అన్నారు మాజీమంత్రి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు. చంద్రబాబు లాంటి అపార అనుభవజ్ఞుడికి, జగన్ లాంటి ఆవేశపరుడు, అరాచకవాదికి మధ్య ఉన్న తేడాను అందువల్ల రాష్ట్రానికి జరిగిన నష్టాన్ని ఇప్పటికే ప్రజలంతా గుర్తించారన్నారు ఆయన. అందుకే చంద్రబాబు లాంటి అనుభవం ఉన్న, అభివృద్ధి దృక్పథం ఉన్న డ్రైవర్ చేతుల్లో రాష్ట్రం స్టీరింగ్ పెట్టాలని వారంతా ఇప్పటికే నిర్ణయానికి వచ్చేశా రన్నారు. బాబు ష్యూరిటీ- భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా ఆదివారం 6, 7 వార్డుల్లో సూపర్ సిక్స్ పథకాలపై ఇంటింటికీ ప్రచారం నిర్వహించారు ప్రత్తిపాటి పుల్లారావు. ఈ సందర్భంగా స్థానికుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కుటుంబ సాధికార సారథులు, తెలుగుదేశం, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలతో సమీక్ష నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ చేసిన అభివృద్ధి గురించి చెప్పుకోవడానికి ఏంలేక ప్రతి విషయాన్ని రాజకీయం చేసి వైకాపా ప్రయోజనం పొందాలని చూస్తోందని దుయ్యబట్టారు. పసలేని ప్రసంగాలతో ఇప్పటికే ప్రజలకు విసుగు తెప్పిస్తోన్న జగన్ ఇక చేసేదేంలేక తనకు తెలిసిన అబద్ధపు, తప్పుడు ప్రచారాల్ని తిరిగి నమ్ముకున్నట్లు కనిపిస్తోందని ఎద్దేవా చేశారు. ఇందుకు పూర్తి భిన్నంగా సాగుతోన్న టీడీపీ అధినేత ఇప్పటికే అన్నివర్గాలకు చేరువయ్యారని, ఆ విశ్వాసంతోనే రాష్ట్రంలో 160కి పైగా స్థానాల్లో కూటమి విజయం సాధించతోబోతందని చెబుతున్నాం అన్నారు.

# రాష్ట్రం 50 ఏళ్ళు వెనక్కుపోయింది : పెమ్మసాని



గుంటూరు (చైతన్యరథం): తెనాలిలో టీడీపీ ఎంపీ అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్ తన కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పెమ్మసాని మాట్లాడుతూ... ఉద్యోగాలు అడిగితే గంజాయి ఇస్తున్నారన్నారు. టీడీపీ హయాంలో పట్టిసీమ పూర్తి చేయడంతో ఈ ప్రాంతానికి సాగు నీరు అందుతోందన్నారు. జగన్ పాలనలో రాష్ట్రం 50 ఏళ్ళు వెనక్కు పోయిందని పెమ్మసాని విమర్శించారు. మరోసారి తప్పు జరిగితే ఈ రాష్ట్రాన్ని ఎవరూ కాపాడలేరన్నారు. వైసీపీ దౌర్జన్యాలను ఖండించడానికి తాను ఒక పోలిక చేశానని పెమ్మసాని అన్నారు. దానిపై ముస్లిం మైనార్టీల మనోభావాలు దెబ్బతిన్నాయని దీనికి తాను క్షమాపణ చెప్పానన్నారు. తనపై విమర్శలు చేసే ముందు వైసీపీ నేతలు ముస్లిం మైనార్టీ మహిళను చెప్పుతో కొట్టారని... అర్చకులపై దాడి చేశారని వాటిన్నింటినీ ఖండించాలన్నారు. సీఎం జగన్ కాపాడుతారనే భావనతో దాడులు చేస్తున్నారన్నారు.

ప్రజలకు మేలు చేయటానికే రాజకీయాల్లోకి వచ్చానని.. ఎవరి మనోభావాలు దెబ్బతీయటానికి కాదని పెమ్మసాని తెలిపారు. అదే టీడీపీ ఉంటే ముస్లిం మహిళను కొట్టిన వ్యక్తిని చీల్చి చెండాడేవారన్నారు. రాష్ట్రంలో ఎక్కడికక్కడ ప్రకృతి వనరులను పూర్తిగా దోచేస్తున్నారన్నారు. మళ్ళీ జగన్ అధికారంలోకి వస్తే రాష్ట్రాన్ని ఎవరూ కాపాడలేరన్నారు.

# మైలవరంలో కేశినేని శివనాథ్ విస్తృత పర్యటన

మైలవరం (చైతన్యరథం): మైలవరం టీడీపీ అభ్యర్థి వసంతకృష్ణ ప్రసాద్‌తో కలిసి విజయవాడ టీడీపీ ఎంపీ అభ్యర్థి కేశినేని శివనాథ్ (చిన్ని) నియోజక వర్గంలో బుధవారం విస్తృతంగా పర్యటించారు. పార్టీ ముఖ్యనేతలను వారి ఇంటికి వెళ్లి మర్యాద పూర్వకంగా కలిశారు. అంతకంటే ముందు విజయవాడ రూరల్ మండలం గొల్ల పూడిపార్టీ కార్యాలయంలో మైలవరం పట్టణానికి చెందిన ఆర్యవైశ్య ప్రతినిధులతో సమావేశం నిర్వహిం చారు. వచ్చే ఎన్నికల్లో టీడీపీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని శివనాథ్ వారికి సూచించారు.



# బైబై కాకాణి అంటున్న సర్వేపల్లి



సర్వేపల్లి (చైతన్యరథం): సర్వేపల్లిలో 1994, 1999 నాటి పరిస్థితులు పునరావృతం కాబోతున్నాయని మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. వైసీపీ పట్ల ప్రజల్లో రోజు రోజుకు నమ్మకం సన్నగిల్లుతోందని, ముఖ్యంగా నియోజకవర్గంలో మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి చెపడుతున్న అవినీతి, అక్రమాలు పెచ్చుమీరిపోతున్నాయని అన్నారు. నియోజకవర్గంలో ఎక్కడ చూసినా అవినీతి విచ్చలవిడిగా పెరిగిపోయిందని, దోచుకోవడం, దాచుకోవడమే లక్ష్యంగా గోవర్ధన్ రెడ్డి వ్యవహారశైలి ఉందన్నారు. నియోజకవర్గ అభివృద్ధి గాలికొదిలేసిన కాకాణికి వచ్చే ఎన్నికల్లో ప్రజలే తగిన గుణపాఠం చెప్పబోతున్నారని అని అన్నారు. సోమిరెడ్డిని గెలిపించుకుంటాం... సర్వేపల్లి నియోజకవర్గాన్ని కాపాడుకుంటామని అనేక మంది యువత, ప్రజలు స్వచ్ఛంధంగా ముందుకు రావడం సంతోషంగా ఉందన్నారు. ఆదివారం సోమిరెడ్డి సమక్షంలో పలువురు వైసీపీ నాయకులు, కార్యకర్తలు టీడీపీలో చేరారు. వారికి సోమిరెడ్డి పార్టీ కండువాక ప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం చంద్రమోహన్‌రెడ్డి మాట్లాడుతూ... ఏప్రిల్ మొదటి వారంలో టీడీపీలోకి భారీ స్థాయిలో జరగబోయే చేరికలను చూసి కాకాణి పోటీలో ఉంటాడా లేదా అనేది అనుమానం కలుగుతోందన్నారు.

## నీతి, నిజాయితీ నమ్మకానికి మారుపేరు ఆర్యవైశ్యులు

- 44వ డివిజన్‌లో అట్టహాసంగా ఆర్యవైశ్యుల ఆత్మీయ సమావేశం
- ముఖ్యఅతిథులుగా హాజరైన పొంగూరు నారాయణ, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి



నెల్లూరు (చైతన్యరథం): నీతి, నిజాయితీ, నమ్మకానికి మారుపేరుగా... భయం-భక్తికి ప్రతిరూపాలుగా ఆర్యవైశ్యులు నిలుస్తారని రాజ్యసభ సభ్యులు, నెల్లూరు పార్లమెంట్ టీడీపీ-జనసేన-బీజేపీ ఉమ్మడి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, మాజీమంత్రి, పొంగూరు నారాయణ అన్నారు. నెల్లూరు నగర నియోజకవర్గ పరిధిలోని 44వ డివిజన్ ఆచారివీధి క్లాత్ మర్చంట్ హాల్‌లో ఆర్యవైశ్యుల ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, మాజీ మంత్రి, సిటీ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పొంగూరు నారాయణ హాజరయ్యారు. 44వ డివిజన్ టీడీపీ ఇన్‌చార్జ్, నెల్లూరు పార్లమెంట్ వాణిజ్యవిభాగం అధ్యక్షులు దర్శి హరికృష్ణ ఆధ్వర్యంలో జరిగిన ఆత్మీయసమావేశంలో నెల్లూరు బులియన్ మర్చంట్ అసోసియేషన్, ఫ్యాన్సీ అండ్ జనరల్ మర్చంట్ అసోసియేషన్, క్లాత్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షులు, సభ్యులతో పాటు అధికసంఖ్యలో 44వ డివిజన్ ఆర్యవైశ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ పొంగూరు నారాయణ మాట్లాడుతూ ఆర్యవైశ్యులు ప్రశాంత వాతావరణం కోరుకుంటారని తెలిపారు. వ్యాపారులు చేసుకుని జీవించే ఆర్యవైశ్యులకు భద్రత, భరోసాతో పాటు ఆర్థికంగా చేయూతనివ్వాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. తాను మంత్రిగా ఉన్న సమయంలో చంద్రబాబు ఆదేశాల మేరకు దేశవిదేశాల్లో తిరిగినప్పుడు పలు విషయాలను గమనించానన్నారు. ఆయా దేశాల వారితో సమావేశమైనప్పుడు వారు ప్రధానంగా రెండు విషయాలను ప్రస్తావిస్తారని, వాటిలో ఒకటి ప్రశాంతవాతావరణం గురించి కాగా, రెండవది కేంద్రంతో ఉన్న సంబంధాలపై ఆరా తీస్తారని చెప్పారు. అంతే స్థానికంగా ప్రశాంత వాతావరణం ఉంటే వ్యాపారాలు గానీ, పరిశ్రమలు గానీ, ఫ్యాక్టరీలు గానీ డెవలప్‌మెంట్ జరుగుతాయన్నది జగమెరిగిన సత్యమని తెలిపారు. అయితే గడిచిన ఐదేళ్లుగా ఆంధ్ర రాష్ట్రంలో అలాంటి వాతావరణం కరువైందని విచారం వ్యక్తం చేశారు. పరిశ్రమలు ఏర్పాటు అయితే డెవలప్‌మెంట్‌తో పాటు ప్రభుత్వానికి ట్యాక్స్ రూపంలో ఆదాయం వస్తుందని, కానీ ఇక్కడ జరుగుతున్న అరాచక పాలనతో పరిశ్రమలు మరోక ప్రాంతానికి తరలిపోతున్నాయని ఆవేదన చెందారు. తద్వారా రాష్ట్రాభివృద్ధి వెనుకబడిపోతుందన్నారు. అయితే రాష్టంలో అభివృద్ధి జరగలన్న, పథకాలు రావాలన్న చంద్రబాబు మళ్లీ రావాల్సిన అవసరం ఎంతైనా ఉందని చెప్పారు.

# టీడీపీతోనే దళితులకు సామాజిక న్యాయం

## ❑ టీడీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు ఎం.ఎస్ రాజు

కళ్యాణదుర్గం (చైతన్యరథం): అనంతపురం జిల్లా, కళ్యాణదుర్గం అసెంబ్లీ నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి అమలినేని సురేంద్రబాబు ఆధ్వర్యంలో ఆదివారం దళితుల ఆత్మీయ సమ్మేళన సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు ఎం.ఎస్ రాజు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా సభకు విచ్చేసిన దళితులను ఉద్దేశించి రాజు ప్రసంగించారు. 'నేను దాదాపు 20 సంవత్సరాలు పాటు దళిత ఉద్యమంలో, తొమ్మిది సంవత్సరాలు తెలుగుదేశం పార్టీలో క్రియాశీలంగా ఉన్నాను. నేడు కళ్యాణదుర్గం అభ్యర్థి సురేంద్రబాబు నాయకత్వంలో కొన్ని వేలమంది దళితులు చంద్రబాబు నాయుడిని ముఖ్యమంత్రిని చేసుకోవడం కోసం ముందుకు రావడం చాలా సంతోషంగా ఉంది. బాబాసాహెబ్ అంబేద్కర్, బాబు జగజ్జీవనరామ్, అన్న నందమూరి తారకరామారావులను మనందరం స్మరించుకోవాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు. ఈ దేశంలో వివక్ష రాజ్యామేలుతున్న సమయంలో దాన్ని కూకటి వేళ్లతో పెకలించి దళితులకు వెలుగునిచ్చిన సూర్యుడు డా. బాబాసాహెబ్ అంబేద్కర్. భారత రాజ్యాంగం అనే ఒక అత్యున్నతమైన గ్రంధాన్ని ఈ దేశానికి అందించి, బైబిల్, ఖురాన్, భగవద్గీత లు కూడా చేయలేని పని దళితుల జీవితాలను మార్చిన మహనీయుడు అంబేద్కర్. భారత రాజ్యాంగం ద్వారా అంబేద్కర్ దళితులకు హక్కులు ఇస్తే వాటిని అమలు చేసి వారికి విద్య, ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి పోరాడిన నాయకుడు బాబు జగజ్జీవన్‌రామ్ అని కొనియాడారు. అడుక్కుంటే వచ్చేది ముష్టి... పోరాడితే వచ్చేది ఆస్తి అని బాబు జగజ్జీవన్‌రామ్ చెప్పిన మాటలను గుర్తు చేశారు.

టీడీపీని స్థాపించి తెలంగాణలో 'నీ కాల్ మొక్కుతా బాంఛన్' అనే నీచపు సంస్కృతి నుంచి దళితులకు విముక్తి కలిగించిన నాయకుడు అన్న నందమూరి తారకరామారావు... ఎన్టీఆర్‌కి మునుపు రాష్ట్రంలో దళితులు, బీసీలకు రాజకీయ హక్కులు ఉండేవి కావు. నేడు మనం చూస్తున్న గురుకుల పాఠశాలలు, దళితులు పొందుతున్న విద్యా, ఉద్యోగ అవకాశాలు సాకారం చేసింది అంబేద్కర్ ఆశయాలను అమలు చేసిన అన్న నందమూరి తారకరామారావే. దళితులు తెల్లన్నం చూడని రోజుల్లో సామాజిక సమానత్వం పాటించి రూ.2 లకే కిలో బియ్యం అందించి పేదవాడి ఆకలి తీర్చిన నాయకుడు ఎన్టీఆర్. ఆ తర్వాత సామాజిక, రాజకీయ, విద్యా, ఉద్యోగ రంగాలలో దళితుల జనాభా దామాషా ప్రకారం ఎవరి వాటా వారికిచ్చిన సామాజిక న్యాయ ప్రధాత చంద్రబాబు నాయుడని కొనియాడారు. చంద్రబాబు నాయుడిని ముఖ్యమంత్రిని చేసుకుంటేనే దళితులకు చట్టబద్ధంగా రావాల్సిన హక్కులు వారికి అందుతాయని.. అందుకోసం దళితులంతా ఏకమై ముందుకు రావాలని కోరారు.



# ఏపీని ఆదుకునే ఎన్నారైలపై ఇంత అక్కసా?

- **వైసీపీ నేత వరికూటి అశోక్‌బాబు వ్యాఖ్యలను ఖండించిన ఎన్ఆర్ఐ టీడీపీ అమెరికా కో ఆర్డినేటర్ జయరాం కోమటి**



అమెరికా (చైతన్యరథం): ఏదేశమేగినా ఎందుకు కాలిడినా.. పొగడరా నీజాతి.. అన్న గురజాడ వారి స్ఫూర్తిని అణువణువునా నింపుకొన్న ప్రవాసాంధ్రులు.. విభజిత ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి తమ వంతు కర్తవ్యంగా అనేక కార్యక్రమాలు చేస్తున్నారు. నిధులు ఇస్తున్నారు. పాఠశాలలను దత్తత తీసుకుంటున్నారు. పల్లెల్లో వైద్య, ఆరోగ్య సేవలను మెరుగుపరుస్తున్నారు. అంతేకాదు.. పన్నులు కూడా కడుతున్నారు. పరిశ్రమల స్థాపన ద్వారా రాష్ట్రంలోని నిరుద్యోగులకు ఉపాధి, ఉద్యోగాలు కల్పిస్తున్నారు. విద్యను అందిస్తున్నారు. కరోనా సమయంలో ప్రభుత్వానికి సమాంతరంగా అనేక కార్యక్రమాలు చేపట్టి.. రోగులను ఆదుకున్నారు. ఇలాంటి ఆపన్న హస్తం అందించే ఎన్నారైలపై వైసీపీ నాయకులు తీవ్ర విమర్శలు చేయడం, బెదిరింపులకు గురిచేయడం అత్యంత దారుణమని ప్రవాసాంధ్రుడు, ఎన్నారై టీడీపీ అమెరికా కోఆర్డినేటర్ 'జయరాం కోమటి' తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఎన్నారైలను బెదిరిస్తూ, ఏపీ అధికార పార్టీ వైఎస్సార్ కాంగ్రెస్‌కు చెందిన బాపట్ల జిల్లా వేమూరు ఎస్సీ నియోజకవర్గం అభ్యర్థి 'వరికూటి అశోక్ బాబు' చేసిన వ్యాఖ్యలను 'జయరాం కోమటి' ఖండించారు. ఇలాంటి వ్యాఖ్యలు చేసి ఏపీకి అన్ని విధాలా సాయం చేస్తున్న ఎన్నారైలను తీవ్రంగా అవమానపరుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి వ్యాఖ్యలు సరికాదని, రాష్ట్రానికి ఎన్నారైల నుంచి అనేక మేళ్లు జరుగుతున్నాయని తెలిపారు.

ఉద్యోగ కల్పన, ప్రజలకు ఆరోగ్య భద్రత, మురికివాడల అభివృద్ధి, గ్రామీణ ప్రాంతాల దత్తత, విద్య, వైద్యం వంటి అనేక రంగాల్లో ఎన్ఆర్ఐలు కృషి చేస్తున్న విషయాన్ని వివరించారు. రాష్ట్రానికి ఆదాయం పెంచేలా పన్నులు చెల్లిస్తున్నారని, అదేవిధంగా పరిశ్రమలు పెట్టి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్తున్నారని చెప్పారు. ఇలాంటి వ్యాఖ్యలు వైసీపీ నేతలు మానుకోవాలని హితవు పలికారు. ఎన్నికల ప్రవర్తనా నియామవళి అమల్లో ఉండగా, బరిలో నిలిచిన వైసీపీ అభ్యర్థి ప్రవాస భారతీయులను ఉద్దేశించి బెదిరింపు వ్యాఖ్యలు చేయడం కోడ్ ఉల్లంఘన కిందకు వస్తాయని 'జయరాం కోమటి' తెలిపారు. ఇటువంటి బెదిరింపులకు పాల్పడుతున్న 'అశోక్‌బాబు'పై ఎన్నికల సంఘం చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

# కువైట్‌లో టీడీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు... మిన్నంటిన సంబరాలు



కువైట్ (చైతన్యరథం): ఎన్ఆర్ఐ తెలుగుదేశం, జనసేన కువైట్ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ 42వ ఆవిర్భావ దినోత్సవం వైభవంగా జరిగింది. పవిత్ర రంజాన్ మాసం పురస్కరించుకుని కువైట్‌లో నివసిస్తున్న తెలుగు ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. తెలుగుదేశం పార్టీ గల్ఫ్ ఎంపవర్మెంట్ కోఆర్డినేటర్ కుదరవల్లి సుధాకర రావు అధ్యక్షతన ఎన్నారై తెలుగుదేశం పార్టీ కువైట్ అధ్యక్షులు మద్దిన ఈశ్వర్ నాయుడు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కుదరవల్లి సుధాకర రావు మాట్లడుతూ... నందమూరి తారక రామారావు 1982లో సమాజమే దేవాలయం - ప్రజలే దేవుళ్ళు అనే నినాదంతో పేదల కోసం పార్టీని స్థాపించారని అన్నారు. అలాంటి పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ముస్లిం సోదరుల పవిత్ర రంజాన్ మాసం శుక్రవారం రోజున, క్రైస్తవ సోదరుల ప్రముఖ పండుగ గుడ్ ఫ్రైడే రోజున జరుపుకోవడం చాలా సంతోషం ఉందన్నారు.

మద్దిన ఈశ్వర్ నాయుడు మాట్లాడుతూ... త్వరలో మే 13న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభకు జరగనున్న ఎన్నికల్లో ఎన్ఆర్ఐలు పాల్గొని ఎన్డీయే కూటమిని గెలిపించాలని, వారివారి కుటుంభసభ్యులను, స్నేహితులను, చుట్టాలను ప్రభావితంచేసి కూటమి అభ్యర్థులను గెలిపించటానికి తమవంతు కృషి చేయాలని కోరారు.

జనసేన గల్ఫ్ జాతీయ కన్వీనర్స్ రామచంద్ర నాయక్, కాంచన శ్రీకాంత్ బాబు మాట్లాడుతూ... మే 13న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభకు జరగనున్న ఎన్నికల్లో ఎన్.డి.యే. కూటమిని గెలిపించి సైకో పాలనకు చరమగీతం పాడాలని, ఆంధ్రప్రదేశ్ ప్రస్తుతం ఒకదుర్మార్గుడి కబంధ హస్తాల్లో ఇరుకుపోయిందని, దొంగ మద్యం, ఇసుక మాఫియా, గంజాయి రవాణా, వంటి అసాంఘిక కార్యక్రమాలకు అడ్డాగా మరిందని, వీటినుండి కాపాడాలంటే ఎన్డీయే కూటమిని గెలిపించాలని కోరారు.

తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ములకల సుబ్బారాయుడు మాట్లాడుతూ... అభివృద్ధి కావాలన్నా, రాష్ట్రరాజధాని కావాలన్నా, పరిశ్రమలు, ఐటీ కంపెనీలు రావాలన్నా ఎన్డీయే కూటమిని గెలిపించాలని పిలుపునిచ్చారు. ఎన్ఆర్ఐలు తెగుదేశం పార్టీ కువైట్ ఉపాధ్యక్షులు షేక బాషా విచ్చేసిన అందరికీ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియచేస్తూ దన్యవాదములు తెలియచేశారు. చివరిగా కేక్‌కట్ చేసి ఇఫ్తార్ విందుతో కార్యక్రమాన్ని ముగించారు.

ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ములకల సుబ్బారాయుడు, గల్ఫ్ కౌన్సిల్ సభ్యులు వెంకట్ కోడూరి, ఎన్ఆర్ఐ టీడీపీ కువైట్ ఉపాధ్యక్షులు షేక్ బాషా, కోశాధికారి ఎనుగొండ నరసింహ, సోషల్ మీడియా ఇన్‌ఛార్జ్ వినిసుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అద్దంకిలో గొట్టిపాటి ఇంటింటి ప్రచారం

అద్దంకి (చైతన్యరథం): అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన వైసీపీని సాగనంపాలని ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ పిలుపునిచ్చారు. మండలంలోని మక్కెనవారిపాలెంలో ఆయన ఎన్నికల ప్రచా రాన్ని ప్రారంభించారు. గత నాలుగు పర్యాయాలు ఇదే గ్రామం నుంచి ఎన్నికల శంఖారావం ప్రారంభించి విజయం పొందటంతో, అదే సెంటిమెంట్‌తో ప్రచారాన్ని ప్రారంభించారు. ముందుగా గ్రామంలోని బీసీ కాలనీలోగల అంకమ్మతల్లి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ ప్రతి ఒక్కరిని పలకరిస్తూ ప్రచారాన్ని ప్రారంభించారు

చైతన్యరథం

## చీకటిపై విజయం సాధించే వెలుగు వైభవం ఈస్టర్

### రంగన్నగూడెం గ్రామంలో సీ.ఎస్.ఐ చర్చ్‌లో ఘనంగా ఈస్టర్ పర్వదినం



గన్నవరం (చైతన్యరథం): మనిషి మస్తికంలోని నైరస్యాన్ని తొలగిస్తూ ఆశను పెంచుతోన్న ఒక ఉత్సాహమే ఈస్టర్ అనిసాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు అన్నారు. కృష్ణాజిల్లా బాపులపాడు మండలం రంగన్నగూడెం గ్రామంలోని సి.ఎస్.ఐ చర్చి నందు సంఘ పెద్దల ఆధ్వర్యంలో ఈస్టర్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆదివారం ఉదయం పాస్టర్లైన గద్దె సువర్ణ రాజు, బంటు చంద్రం, బంటు ప్రసన్న రాణీల ఆధ్వర్యంలో రంగన్న గూడెం గ్రామంలోని ప్రజలు సుభిక్షంగా ఉండాలి అని ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ ప్రముఖులు, సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు మాట్లాడుతూ... పాపానికి సంకేతం మరణము అని దానిమీద మహాజేరిని మ్రోగించి సాధించిన విజయమే ఈస్టర్ అని అన్నారు. మానవుని జీవితం చీకటి వెలుగుల సమ్మేళనము అని ప్రతి వైభవము వెనుక ఒక విషాదం దాగి ఉంటుంది అని సౌఖ్యానికి కష్టము, సంతోషానికి దుఃఖమూ ప్రాతిపదికలూ అని మరణించింది లే ఆ విత్తనము అని నిరుత్సాహ పడకూడదు అని అందులోంచి పొడుచుకుంటూ చిగురులు పైకి లేస్తాయి అనేది మనం గ్రహించాలి అని అన్నారు. సమాజంలో మానవులు ఒక్కొక్కసారి తెలిసో తెలియకో తప్పు చేస్తాము అని అందులోంచి మేల్కొని బాగా కోల్కొని మళ్లీ సాధారణ స్థితికి చేరాలి అని అదే ప్రతి మనిషికీ ఈస్టర్ ఇచ్చే సందేశం అని అన్నారు.

## రాష్ట్రాన్ని రాతియుగం నుంచి స్వర్ణయుగం వైపు నడిపించే సారథి చంద్రబాబు

### టీడీపీ నేత ఆదిరెడ్డి శ్రీనివాస్

రాజమహేంద్రవరం (చైతన్యరథం): రాష్ట్రాన్ని రాతియుగం నుంచి స్వర్ణయుగం వైపు నడిపించే సారథి తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్ర బాబునాయుడు అని రాజమహేంద్రవరం సిటీ నియోజకవర్గ టీడీపీ - జనసేన - బీజేపీ కూటమి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి ఆదిరెడ్డి శ్రీనివాస్ పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన మీడియాతో మాట్లాడారు. శ్రీకాళహస్తిలో నిర్వహించిన ప్రజాగళం సభలో చంద్రబాబు తనను తాను డ్రైవర్‌గా అభివర్ణించారన్నారు. ప్రజలను రాతియుగం నుంచి స్వర్ణయుగం వైపు నడిపించే డ్రైవర్‌ని తాను అని చెప్పారని, అనుభవం, బాధ్యత ఉన్న నేతగా మన కోసం చంద్రబాబునాయుడు చేసే పోరాటంలో మనం అండగా నిలవాలని పిలుపునిచ్చారు. ఆయన డ్రైవర్ అయ్యి రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు నడిపిస్తారన్నారు. జగన్ అసమర్థ, అవినీతి పాలనతో రాష్ట్రంలో అభివృద్ధి నిలిచిపోయిందన్నారు. అన్ని రాష్ట్రాలు జెట్‌స్పీడ్‌తో దూసుకు పోతుంటే మన రాష్ట్రం వెనుక బడిపోయిందన్నారు. జగన్‌రెడ్డి రివర్స్ పాలనతో ప్రజలు జీవితాలు రివర్స్ అయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. యువత భవితకు బాబు హామీ ఇస్తున్నారని, యువత భవిత మన చంద్రబాబు బాధ్యతన్నారు. యువత భవిష్యత్ ప్రయాణాన్ని టీడీపీ చూసుకుంటుందన్నారు. మహిళలూ ఆర్టీసి బస్సులో ఉచిత ప్రయాణమే కాదు... వారి జీవన ప్రయాణంలోను చంద్రన్నే డ్రైవరన్నారు. మమ్మల్ని భద్రంగా, క్షేమంగా, సాధికారత వైపు శరవేగంగా తీసుకుపోయే బాధ్యత చంద్రబాబ ుదేనన్నారు. రాష్ట్ర ప్రజలకు హామీ ఇస్తున్నా రాష్ట్ర భవిష్యత్ ప్రయాణానికి అనుభవం ఉన్న డ్రైవర్‌గా మారి అభివృద్ధి వైపు మిమ్మల్ని తీసుకువెళతా అని మాట ఇస్తున్నా అని బాబు హామీ ఇచ్చారన్నారు.



## బిసిల ద్రోహి జగన్‌రెడ్డి : లుక్కా సాయిరాం ప్రసాద్ మండిపాటు



విజయవాడ (చైతన్యరథం): ఒక్కఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చిన జగన్ రాష్ట్రాన్ని సర్వనాశనం చేశార టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి లుక్కాసాయిరాం ప్రసాద్ గౌడ్ వ్యాఖ్యానించారు. ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన జగన్ బీసీలను ద్రోహం చేశాడని మండిపడ్డారు. సిద్ధం సభల్లో, ఎన్నికల ప్రచార సభల్లో తన మ్యానిఫేస్టులో పొందుపరిచిన హామీలు 99 శాతం పూర్తి చేశానని చెబుతూ ప్రజలను మరో మోసం చేస్తున్నాడని అన్నారు. ఆదివారం లుక్కాసాయిరాం ప్రసాద్‌గౌడ్ విజయవాడలో మీడియాతో మాట్లాడారు. ఈ సమావేశంలో బిసి డిక్లరేషన్ పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా లుక్కా మాట్లాడుతూ... సమాజంలో 50 శాతంపైగా వున్న బిసిలకు తీవ్రం అన్యాయం చేశాడని ఆరోపించారు. ఫీజు రీయింబర్స్మెంట్స్ రద్దు చేసి పేద విద్యార్థులకు అన్యాయం చేశాడన్నారు. చంద్రబాబు అమలు చేసిన విదేశీవిద్య పథకాన్ని రద్దు చేసి విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలాడుకున్నాడన్నారు. నిరుద్యోగ యువతకు జాబ్ క్యాలెండర్ ప్రతి సంవత్సరం ప్రకటిస్తానని నమ్మించి మోసం చేశాడు. మెగా డీఎస్సీ ఇస్తానని చెప్పి ఎలక్షన్స్ వచ్చేటప్పటికీ 23 వేల పోస్టులు వుంటే... కేవలం 6వేల300 పోస్టులు ప్రకటించి చేతులు దులుపుకున్నాడని తెలిపారు. అయితే ఈ నోటిఫికేషన్‌ను ఎన్నికల కమిషన్ నిలుపుదల చేసిందని తెలియజేశారు. బిసిల వ్యతిరేకి జగన్‌రెడ్డి అని అన్నారు. 75 వేల కోట్ల రూపాయల సబ్ ప్లాన్ నిధులు దారి మళ్లించి ద్రోహం చేశారని, స్థానిక సంస్థలో 34 శాతం రిజర్వేషన్లు ఉంటే 24 శాతానికి తగ్గించి 16 వేల 800 పదువులు బిసిలకు దూరం చేశాడని ధ్వజమెత్తారు. 13 బిసి భవనాలు, 1187 కమ్యూనిటీ హాల్స్ నిర్మాణం రద్దు చేశాడని, చంద్రబాబు ప్రకటించిన పెళ్లి కానుకలు, పండుగ కానుకలు రద్దు చేసి బిసిలకు రిక్తహస్తాలు చూపించాడని తెలిపారు. టీటీడీ, ఏపిఐఐసి, ఆర్టీసీ, పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ లాంటి పెద్ద కార్పొరేషన్లకు బిసిలను చైర్మన్లుగా చేసిన ఘనత చంద్రబాబుకే దక్కుతుందన్నారు. వాలంటీర్ వ్యవస్థ పట్ల చంద్రబాబు కానీ, టీడీపీ నాయకులకి కానీ ఎటువంటి వ్యతిరేకత లేదని లుక్కా స్పష్టం చేశారు.

## టిడిపి, జనసేన, బిజెపి సంకీర్ణ ప్రభుత్వంతోనే మహిళల సంక్షేమం



జగ్గంపేట (చైతన్యరథం): జగ్గంపేట తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుండి రెండో విడత మహాశక్తి కమిటీ గ్రామాల్లో తిరుగుతూ సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించేందుకు ప్రత్యేక వాహనంలో బయలుదేరి వెళ్లారు. వీరి వాహనాన్ని జెండా ఊపి ప్రారంభించిన జ్యోతుల నెహ్రూ, ఈ సందర్భంగా మహాశక్తి కమిటీ మహిళలు మాట్లాడుతూ... చంద్రబాబు మహాశక్తి సూపర్ సిక్స్ పథకాలు ఆడబిడ్డ నిధి 18 సంవత్సరాల నుండి 59 సంవత్సరాల వరకు నెలకు 1500 రూపాయలు అందించడం జరుగుతుందని, వృద్ధులకు వితంతువులకు నెలకు 4000 రూపాయలు పెన్షన్ పెంచి అందించడం జరుగుతుందని తల్లికి వందనం పేరుతో ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి సంవత్సరానికి 15000 ఇవ్వడం జరుగుతుందని సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందించడం జరుగుతుందని మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతులకు కౌలు రైతులకు సంవత్సరానికి 20వేల రూపాయలు ఆర్థిక సహాయం, ప్రతి ఇంటికి సురక్షిత త్రాగునీరు అందించడం, యువతకు 20 లక్షల ఉద్యోగాలు వంటి పథకాలు ఎన్నో టిడిపి, జనసేన, బిజెపి సంకీర్ణ ప్రభుత్వం ఏర్పడి ఆంధ్ర రాష్ట్ర భవిష్యత్తు బంగారుబాట అవుతుందని అభివృద్ధి సంక్షేమం సమాంతరంగా అందించే చంద్రబాబును ముఖ్యమంత్రిగా జ్యోతుల నెహ్రూను శాసనసభ్యుడిగా గెలిపించవలసిన బాధ్యత ప్రతి ఒక్కరి మీద ఉందని ప్రచారం నిర్వహిస్తున్నామని రేపు రాబోయే ఎన్నికల్లో ప్రతి ఒక్కరు సైకిల్ గుర్తుకు ఓట్లు వేయాలని ప్రచారం నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట నియోజకవర్గం మహిళా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## పింఛన్ల సొమ్ము సొంతానికి దారి మళ్లించి ఈసీపై నిందలా?

### జీవీ, మక్కెన సమక్షంలో తెలుగుదేశంలో చేరిన 29 వైసీపీ కుటుంబాలు



వినుకొండ (చైతన్యరథం): అవ్వ, తాతల పింఛన్ల డబ్బుని కూడా సొంతానికి మళ్లించుకోవడమే కాకుండా... ఆ నెపాన్ని ఈసీపైకి నెట్టాలని చూస్తున్నారంటూ రాష్ట్ర ప్రభుత్వంపై తెలుగుదేశం పార్టీ పల్నాడు జిల్లా అధ్యక్షుడు జీవీ ఆంజనేయులు వ్యాఖ్యానించారు. ఈసీ విధులకు దూరంగా పెట్టిన వాలంటీర్లను పావులుగా వాడుకుంటూ ఈ విషయంలో గ్రామాల్లో తెలుగుదేశం పార్టీపై దుష్ప్రచారం చేస్తున్నారని ఆయన దుయ్యబట్టారు. ఈ మేరకు వాట్సాప్ గ్రూపులు, సామాజిక మాధ్యమాల్లో వైసీపీ... వారి అనుకూల వాలంటీర్లు చేస్తున్న అబద్ధపు ప్రచారాన్ని తీవ్రస్థాయిలో ఖండిస్తున్నామన్నారు. ఈసీ వాలంటీర్లను పక్కన పెట్టమన్నప్పటికీ సచివాలయ సిబ్బంది, గ్రామ కార్యదర్శులతో పింఛన్ల పంపిణీ చేపట్టకపోవడానికి నిధుల కొరతే కారణం గానీ, వేరే ఏం లేదన్నారాయన. ఇప్పటికైనా ప్రభుత్వ అధికారుల ద్వారా యుద్ధ ప్రాతిపదికన పింఛన్ల పంపిణీ చేపట్టాలని డిమాండ్ చేశారు. తెలుగుదేశం పార్టీ కూటమి అధికారంలోకి రాగానే ప్రతినెలా రూ.4వేల పింఛను ఇంటికే అందిస్తామని చంద్రబాబు ఇచ్చిన హామీని ఈ సందర్భంగా గుర్తుచేశారు. వినుకొండ ఒకటో వార్డు సిద్ధార్థ నగర్‌కు చెందిన 29 కుటుంబాలు ఆదివారం వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరాయి. వినుకొండలోని పార్టీ కార్యాల యంలో జీవీ ఆంజనేయులు, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జున రావు వారందరికీ తెలుగుదేశం కండువాలు కప్పి పార్టీలోకి సాద రంగా ఆహ్వానించారు. ఆసందర్భంగా మాట్లాడిన జీవీ ఆంజనేయు లు ప్రతి నెలా 1వ తేదీన పింఛన్లకు ఇవ్వాల్సిన డబ్బును జగన్ ఈ సారి జగన్ సొంత కాంట్రాక్టర్ల బిల్లులకు దోచిపెట్టి ఇప్పుడు దొంగ నాటకాలాడుతున్నారన్నారు. ఖజానాలో సరిపడా డబ్బుల్లేకూడా చేసింది కాక తమ దుర్మార్గాన్ని కప్పిపెట్టుకోవడానికి ఈసీ, మాజీ ఎన్నికల కమిషనర్ నిమ్మగడ్డ రమేష్‌కుమార్‌పై బురదజల్లాలని చూస్తున్నారని తూర్పారబట్టారు. ఇదే సమయంలో వైసీపీ పాలనలో వినుకొండ అభివృద్ధి పూర్తిగా కుంటుపడిందన్నారు జీవీ. ఐదేళ్లుగా వైసీపీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు వార్డుల్లో కనీస సమస్యలు కూడా పట్టిం చుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తమ ప్రభుత్వ రాగానే మొదటి ప్రాధాన్యతగా తీసుకొని వార్డుల్లోని సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. పార్టీలో చేరిన వారికి తగిన గుర్తింపు లభిస్తుందని అన్నారు.

## వైకాపా నుండి తెదేపాలో చేరిక



విజయనగరం పట్టణం 2వ డివిజన్‌కు చెందిన మజ్జి మున్నా, ఇందిల ధర్మ, కె. ఉమా, అప్పికొండ సుచరిత, మొర బాల ఆదిత్యతో పాటు సుమారు 30 కుటుంబాలకు చెందిన వైసీపీ నాయకులు ఆదివారం అశోక్ గారి బంగ్లాలో తెలుగుదేశం - జనసేన - బీజేపీ కూటమి విజయనగరం శాసనసభ ఉమ్మడి అభ్యర్థి, పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి, పార్లమెంట్ అభ్యర్థి కలిశెట్టి అప్పలనాయుడు సమక్షంలో వైసీపీ నుండి తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారిని పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు.